


www.voodyam.com

Estd :1999

# వుదయం

సోమవారం, అక్టోబర్ 20, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 247 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY




Karimnagar & Warangal

# అన్ని విధాలుగా సహకారం అందిస్తాం.

## ఏపీకి మేలు చేసే ఏ అవకాశాన్నీ వదిలిపెట్టొద్దు ప్రవాసాంధ్రులతో భేటీలో మంత్రి లోకేశ్



సిడ్నీ: కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న లోకేశ్.. సిడ్నీలో ప్రవాసాంధ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని లోకేశ్ అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా.. 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైకాపా హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు."చాలా రాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ.. ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్‌కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్నిరంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం. ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసిడర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి.. అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు.. క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంది" అని లోకేశ్ చెప్పారు.

## దీపావళి శుభాకాంక్షలు



వుదయం తెలుగు దినపత్రిక విలెకర్లకు, పాఠకులకు, శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు


సెలవు : దీపావళి సందర్భంగా కార్యాలయానికి సోమవారం సెలవు.మంగళవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం 22వ తేది.

## '12వేల ప్రత్యేక రైళ్ల జాబితా




హైదరాబాద్,అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): దీపావళి, ఛఠ్ పూజ వంటి పండుగల నేపథ్యంలో 12వేల ప్రత్యేక రైళ్ల సర్వీసులు నడుపుతున్నామంటూ రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ చేసిన విమర్శల్ని రైల్వేశాఖ తిప్పికొట్టింది. 'రీల్ మినిస్టర్.. 12వేల రైళ్లు ఎక్కడ?' అని విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ పెట్టిన పోస్టుకు కౌంటర్ ఇచ్చింది. ఈ మేరకు పండుగ సీజన్ వేళ ప్రయాణికుల సౌలభ్యం కోసం అక్టోబర్, నవంబర్ మాసాల్లో దేశ వ్యాప్తంగా నడిపే 12వేలకు పైగా ప్రత్యేక రైళ్ల సర్వీసుల జాబితాను 'ఎక్స్'లో షేర్ చేసింది. పండుగ సీజన్‌లో ప్రయాణికులు తమ కుటుంబాల్ని కలిసేందుకు రైలు సేవలను ఉపయోగిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయా కుటుంబాలను ఆందోళనకు గురిచేసేలా తప్పుదారి పట్టించే వీడియోలను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది.

## మా నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి



చైనా : తమ దేశంలో ప్రామాణిక సమయాన్ని పర్యవేక్షించే నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి చేసినట్లు చైనాకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీ ఆరోపించింది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక కథనంలో పేర్కొంది. ఈ హ్యాకింగ్ వెనుక అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ హస్తం ఉన్నట్లు వెల్లడించింది. మార్చి 2022లో తొలిసారి ఈ సైబర్ దాడులు మొదలైనట్లు పేర్కొంది. నేషనల్ టైమ్ సెంటర్‌లోని ఉద్యోగుల ఫోన్లు, కంప్యూటర్ల నుంచి సున్నితమైన సమాచారాన్ని అమెరికన్లు తస్కరించినట్లు చెప్పింది. ఈ ఆరోపణలపై అమెరికా ఇప్పటి వరకు స్పందించలేదు. టైమ్ సెంటర్ ఉద్యోగులు వాడే విదేశీ ఫోన్లలోని మెసేజింగ్ యాప్‌లో ఉన్న బలహీనతలను ఆధారంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడినట్లు చైనా పేర్కొంది. అమెరికా, ఐరోపా, ఆసియా వ్యాప్తంగా ఉన్న వర్చువల్ సర్వర్లను దాడులకు వాడుకొన్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన బలమైన ఆధారాలను చైనా సైబర్ సెక్యూరిటీ సంస్థలు సేకరించినట్లు వెల్లడించింది. దీంతో పాటు తమ రక్షణ వ్యవస్థను కూడా అప్‌గ్రేడ్ చేసుకొన్నట్లు చెప్పింది.చైనాలోని షాంక్సీ ప్రావిన్స్‌లోని షియాన్ నగరంలో నేషనల్ టైమ్ సర్వీస్ సెంటర్ ఉంది. చైనీస్ ఆకాడమీ ఆఫ్ సైన్సెస్ దీనిని నిర్వహిస్తోంది. దేశంలోని ప్రామాణిక సమయాన్ని అత్యంత కచ్చిత్వంతో నిర్వహిస్తుంది. ముఖ్యంగా కమ్యూనికేషన్స్, ఫైనాన్స్, పవర్, ట్రాన్స్‌పోర్ట్, మ్యాపింగ్ డిఫెన్స్ రంగాలకు ఇది అత్యంత కీలకమైంది.


## ష్యా కీలక గ్యాస్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ దాడి..!



రష్యా లోని ఓరెన్‌బర్గ్ ప్రాంతాంలోని అతిపెద్ద గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. కీవ్‌కు తూరువైపు 1,700 కిలోమీటర్ల దూరం చొచ్చుకొచ్చి మరీ ఈ దాడి చేయడం గమనార్హం. ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి దాడుల శక్తిని గణనీయంగా పెంచుకొందనడానికి ఈ దాడి ఉదాహరణగా నిలిచింది. ఈ దాడి కారణంగా ప్లాంట్లలోని ఓ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత వీటిని అదుపులోకి తెచ్చినట్లు ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని వెల్లడించారు. దాడి చోటు చేసుకొన్న ప్రదేశం జనావాసాలకు అతి దగ్గరగా ఉందని చెప్పారు. రష్యాలోని సుదూర ప్రాంతాల్లో కూడా ఉక్రెయిన్ దళాలు డ్రోన్లు దాడులు చేస్తున్నాయి. గత నెల దాదాపు 2,000 కిలోమీటర్ల మేరకు లోపలకు చొచ్చుకొచ్చి దాడికి తెగబడ్డ ఘటనలున్నాయి. రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు ఇది సవాలుగా మారింది. సైబీరియా, ఊరల్ పర్వతాల్లో చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొంటున్నాయి. తాజాగా సమర రీజయన్‌లో కూడా డ్రోన్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. అయితే స్థానికులు మాత్రం ఇది చమురు రిఫైనరీని లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతున్నారు. కానీ, ఈ దాడిపై గవర్నర్ మాత్రం ఎటువంటి సమాచారం వెల్లడించలేదు.

## భారతీయులను బహిష్కరించాలి

### – అమెరికా నేత విద్వేషపూరిత వ్యాఖ్యలు



వాషింగ్టన్:అమెరికా కు చెందిన రాజకీయ నేత చాండ్లర్ లాంగేవిన్ భారతీయులకు వ్యతిరేకంగా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. యూఎస్‌లో ఉన్న ప్రతి భారతీయుడిని వెంటనే బహిష్కరించాలంటూ ఆయన పెట్టిన పోస్టులపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో పామ్ బే నగర కౌన్సిల్ ఆయనపై చర్యలు తీసుకుంది.చాండ్లర్ లాంగేవిన్ ) ఫ్లోరిడాలోని పామ్ బే సిటీ కౌన్సిల్‌కు చెందిన యూఎస్ కన్జర్వేటివ్ నాయకుడు. ఆయన భారతీయుల ు ఉద్దేశిస్తూ పెట్టిన విద్వేషపూరిత పోస్టులపై అక్కడి భారతీయ అమెరికన్ గ్రూపులతో పాటు కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. గత నెల నుంచి లాంగేవిన్ భారతీయులకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతూ వచ్చారు. ఓ భారతీయ ట్రక్ డ్రైవర్ చేసిన ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందనే వార్తను లాంగేవిన్ పంచుకున్నారు. దీనికి 'అమెరికాలోని భారతీయులందరినీ వెంటనే బహిష్కరించాలి' అని రాసుకొచ్చారు. ఆ తర్వాత 'అమెరికా గురించి పట్టించుకునేందుకు ఒక్క భారతీయుడు కూడా లేరు. వారు మనల్ని ఆర్థికంగా దోపిడి చేస్తున్నారు. భారత్‌ను, ఆ దేశ ప్రజలను ప్రోత్సహించేందుకే ఇక్కడ ఉన్నారు. అమెరికన్ల కోసం మాత్రమే ఈ దేశం' అని మరో పోస్టులో వ్యాఖ్యానించారు. లాంగేవిన్ వ్యాఖ్యలను పామ్ బే మేయర్ మదీనా తీవ్రంగా తప్పుబట్టారు. ఇతరులను కించపరిచేలా, విలువలు తగ్గించేలా మన మాటలు ఉండకూడదని, అలాంటి వారికి ఇక్కడ చోటులేదని ఘాటుగా బదులిచ్చారు. అయినప్పటికీ.. ఆ రాజకీయనేత తన పోస్టుల పరంపరను ఆపలేదు. ఇటీవల 'ఈ రోజు నా పుట్టినరోజు. ప్రతి భారతీయుడి వీసాను రద్దు చేసి వెంటనే వారిని ఇక్కడి నుంచి బహిష్కరించాలి. ఇదే నా కోరిక' అంటూ పెట్టిన పోస్టుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ట్యాగ్ చేశారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో నగర కౌన్సిల్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో కౌన్సిల్ లాంగేవిన్‌పై చర్యలు తీసుకుంది. ఇక నుంచి ఆయన ఏదైనా అజెండాను ప్రవేశపెట్టాలనుకుంటే ముందే ఏకాభిప్రాయం పొందాల్సి ఉంటుంది.

అంతేకాక.. కమిటీ నుంచి ఆయన్ను తొలిగించడంతో పాటు ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా చేసింది. ఈ చర్యలను లాంగేవిన్ తీవ్రంగా ఖండించారు.

## సీఎం ఆదేశాలతో రాళ్లపాడు వెళ్లిన మంత్రులు అనిత, నారాయణ



వెల్లారు. కులరంగు పులమడం దారుణం: మంత్రి నిమ్మల

నెల్లూరు: నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం రాళ్లపాడులో తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్యపై హోంమంత్రి అనితను.. సీఎం చంద్రబాబు నివేదిక కోరారు. కూటమి నేతలతో కలిసి రాళ్లపాడు వెళ్లి ఘటనపై నివేదిక ఇవ్వాలని హోం మంత్రిని ఆదేశించారు. కొద్ది రోజుల క్రితం తన సోదరులతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తున్న లక్ష్మీనాయుడిని అదే గ్రామానికి చెందిన హరిశ్చంద్రప్రసాద్ కారుతో ఢీ కొట్టి చంపారు. వ్యక్తిగత కక్షలతో జరిగిన ఈ హత్యలో పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఘటనపై రాజకీయంగా దూమారం లేవడంతో మరింత లోతుగా విచారణకు ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం ఆదేశాల మేరకు మంత్రులు అనిత, నారాయణ నెల్లూరు జిల్లా రాళ్లపాడు

ఈ హత్యకు వైకాపా కులరంగు పులిమిందని మంత్రి రామానాయుడు విమర్శించారు. వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే.. కులాలతో సంబంధమేంటని ప్రశ్నించారు. వైకాపా దిగజారుడు, దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ట అని మండిపడ్డారు. శవరాజకీయాల మంటల్లో చలికాచుకోవాలని వైకాపా చూస్తోందని మంత్రి ఆక్షేపించారు. హత్యకు పాల్పడిన నిందితుడిని తమ ప్రభుత్వం అరెస్టు చేయించిందని, వైకాపా వికృత చేష్టలు చూసి ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. రాజకీయ ముసుగులో నేరగాళ్లు సృష్టించే వదంతులు నమ్మొద్దన్నారు.

# సాంస్కృతిక, కళారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

◆ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష రాజాంలో జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రంను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

◆ కళాకారులకు ప్రత్యేక పెన్షన్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ

◆ కళారంగం అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని పిలుపు..సీఎం,డిప్యూటీ సీఎంలతో చర్చించి అమలు చేస్తామని హామీ

◆ కళల జీవం పోసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కళల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్న మంత్రి దుర్గేష్



రాజాం అక్టోబర్ 17 వుదయం న్యూస్ భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి మార్గదర్శకమైన కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సాంస్కృతిక, కళారంగానికి పెద్దపీట వేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం విజయనగరం జిల్లా రాజాంలోని వస్త్రపురి కాలనీలో జి. యమ్. ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రంను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కళల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటక సమాజాలను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. కళాకారులకు ఏ సౌకర్యం కల్పించాలన్నా సంబంధిత డేటా బ్యాంకు ఉపయోగపడుతుందన్నారు. కళారంగం పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తిగా కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తానని, ఈ సందర్భంగా రాజాం శాసనసభ్యులు కోండ్రు మురళి కళాకారుల అభ్యున్నతి కోసం అందించిన ప్రతిపాదనలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో కళారంగం అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని స్థానిక నాయకులకు, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణకు సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి సంబంధిత అంశాలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంగికం, అభినయం, వాచకంల సమ్మేళనమే కళ అని మంత్రి దుర్గేష్ అన్నారు. అందమైన రూపంతో పాటు మంచి కంఠస్వరం, హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేదే కళ అని అభివర్ణించారు. అంతరించిపోతున్న కళను, కళాకారులను గౌరవించడంతో పాటు మానవ జీవితాల్లో కళ ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. సుస్థిరమైన సమాజ నిర్మాణం కోసం సాహిత్యం, కళలు, సంస్కృతి, వారసత్వ సమ్మేళనాలు, కళాత్మకమైన ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలుపుతూ కళల విలువ నేటి యువత తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో కళలకు ప్రాధాన్యతనివ్వలేదని, కళారంగాన్ని పట్టించుకోలేదని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వంలో కళలకు, సాంస్కృతిక పునరుజ్జీవనానికి పెద్దపీట వేస్తున్నామని, కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామన్నారు. గత ప్రభుత్వం కళాకారులకు ప్రత్యేకంగా ఇచ్చే పెన్షన్ ను అందరితో పాటు ఇచ్చే పెన్షన్లలో కలిపారని ఓ కళాకారుడి ఆవేదనను మంత్రి దుర్గేష్ ప్రస్తావించారు. కళాకారులకు డబ్బు ముఖ్యం కాదని కానీ కళాకారులు అన్న పేరుతోనే పెన్షన్ ఇస్తేనే తమకు ఆత్మగౌరవంగా ఉంటుందని చెప్పిన మాటలను తాను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్ది అతి త్వరలోనే కళాకారుల పేరుతోనే గౌరవ వేతనంగా అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని కళాకారులకు, కళారంగానికి పూర్తిగా సహకారం అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. కళలకు పట్ల కూటమి ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందన్నారు. కళలకు జీవం పోసే దిశగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కళాకారులను అవార్డులతో సత్కరిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన ప్రతి సందర్భంలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ నేషనల్ స్కూల్

## ఆరోగ్యం ఆహార హెల్త్ న్యూట్రిషన్

కడప అక్టోబర్ 19 వుదయం న్యూస్ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వైఎస్ఆర్ కడప జిల్లా ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు రైల్వే కాలనీలోని మేరీ నగర్ నందు ఆరోగ్యము ఆహారంపై మేరీ నగర ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి వేమన యూనివర్సిటీ తెలుగు డిపార్ట్మెంట్ ప్రొఫెషన్ ఈశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారై మాట్లాడుతూ ఆరోగ్యం ఆహారం గురించి ఆరోగ్యం అంటే శరీరము మనసు సామాజికపరంగా సక్రమంగా ఉండటం అంటే పోషణ మన శరీరానికి అవసరమైన పోషక పదార్థాలు విటమిన్లు రా ప్రోటీన్లు కార్బో హైడ్రోజన్ కొవ్వులు ఆరోగ్యం నుంచి మంచి ఆహారాన్ని కాపాడుకోవడానికి సరైన పోషక పదార్థాలు, జీవన శైలిని అనుసరించవలెనని తెలపడమైనది. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చెప్పలి రాజారావు మాట్లాడుతూ, పిల్లలు పెద్దలు సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత నీరు తాగడం వ్యాయామం చేయడం సరైన సమయంలో నిద్ర పోవడం మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం మన అందరి బాధ్యత మంచి పోషక ఆహారం తీసుకుంటే శరీరం బలంగా రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేరీ నగర్ ప్రజలు ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజసేవయే పరమో ధర్మ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిర ముగింపు ఉత్సవాలు




కడప అక్టోబర్ 19 వుదయం న్యూస్ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎర్రగుంట్ల రెండవ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడురోజుల ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. చివరి రోజు "ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన ప్రచార కార్యక్రమం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ కనపర్తి త్రివిక్రమ్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల సారాన్ని వివరించుతూ "ప్రతి ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుడు సమాజానికి వెలుగు చూపే దీపస్తంభంలాంటివాడు. ప్రజల్లో చైతన్యం రగిలించడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏకో నారాయణ, సంటప్ప నరహరి, రమణ నాయకులు తయారుచేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. వాటిని స్వచ్ఛంద సేవకులు శాంతినగర్ కాలనీలోని ప్రజలకు అందజేసి, పథకాల గురించి సవివరంగా వివరించారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, వారికి స్పష్టతను ఇచ్చారు. తదుపరి నిర్వహించిన అవగాహన ర్యాలీలో సేవాస్ఫూర్తితో నిండిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు "సేవే మన ధ్యేయం", "ప్రజా సేవే పరమోన్నతమైన పూజ" వంటి నినాదాలతో కాలనీ వీధులు మార్మోగేలా చేశారు. ముగింపు సభకు ప్రధాన అతిథులుగా విచ్చేసిన ప్రొద్దుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణ్ రెడ్డి ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుల సేవాదృక్పథాన్ని కొనియాడుతూ, "ఇలాంటి శిబిరాలు యువతలో దేశసేవా భావం, సామాజిక బాధ్యత, మానవతా స్ఫూర్తి పెంపొందిస్తాయి" అని ప్రశంసించారు. వారు స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక శిబిర సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశభక్తి, సేవా భావం, సామాజిక విలువలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా "సమాజ సేవే నిజమైన విద్య" అనే సందేశాన్ని పంచారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి నాగమహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం అనే మహోన్నత తత్వం, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల మనసుల్లో నాటుకోవడం ఈ శిబిరం యొక్క ప్రధాన ఫలితం. ఈ విజయవంతమైన శిబిరానికి ప్రేరణనిచ్చిన ప్రిన్సిపల్ కి, అధ్యాపక సిబ్బందికి, కళాశాల కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అన్నారు. అలాగే యోగివేమన యూనివర్సిటీ జాతీయ సేవా పథక కోఆర్డినేటర్ కి రాష్ట్ర ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ కి మార్గదర్శకత మద్దతుకు ప్రత్యేకముగా నాగమహేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరం విద్యార్థుల్లో స్వీయ నియంత్రణ, సమయపాలన, సమాజంపై బాధ్యతా భావం, దేశభక్తి, మానవతా దృక్పథం వంటి విలువలను పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడురోజుల శిబిరం "సేవే సుఖం సేవే జీవిత ధ్యేయం" అనే నినాదాన్ని సార్థకం చేసింది.

## దీపావళి పండుగ వేళ టపాసులు కాల్చడంలో జాగ్రత్తలు పాటించండి

**ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్**



కడప అక్టోబర్ 19 వుదయం న్యూస్దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దీపావళి వెలుగుల పండుగ అని చిన్నాపెద్దా తేడా లేకుండా ఇంటిల్లిపాదీ ఆస్వాదించే ఆనందాల వేడుక అని అందరూ బాణసంచా కాల్చి హ్యాపీగా జరుపుకొంటారని అన్నారు. చిన్నారులకు పక్కనే ఉండి కాకరపువ్వొత్తులు, చిచ్చుబుడ్లు, భూచక్రాలు లాంటి వాటిని కాల్చడంలో తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దవాళ్లు సహాయం చేస్తూ తగు జాగ్రత్తలు చెబుతూ హెచ్చరిస్తూ వారి ఆనందాన్ని కుటుంబ సభ్యులు ఆస్వాదించాలని పేర్కొన్నారు. యువతీయువకులు అయితే లక్ష్మీ బాంబులు, పెద్ద పెద్ద క్రాకర్స్? కాల్చుతూ పోటాపోటీగా సంబరాలు జరుపుకుంటారు. ఈ క్రమంలో టపాసులు పేల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధమవుతున్న నేపథ్యంలో చిన్నాపెద్ద అంతా కలిసి బాణాసంచా, మతాబులు కాల్చుతూ తమ ఆనందాన్ని పొందుతారని తెలిపారు. ఈ క్రమంలో దీపాలంకరణలతో నిర్వహించుకునే దివాలి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, విషాదాన్ని దరిదాపులకు రానివ్వొద్దని విజయ్ కుమార్ తెలిపారు. బాణాసంచా విక్రయించే షాపు యజమానులు అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని సూచించారు. దుకాణాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అప్రమత్తతోనే ఆనంద దీపావళిని జరుపుకోవాలని, అందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అటు బాణాసంచా విక్రేతలకు, ఇటు ప్రజలకు వివరించారు. బాణాసంచా విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా షాపుల్లో ఇసుక, నీటి బకెట్లతో పాటు అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. బాణసంచా నిల్వ చేసే ప్రదేశాలు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలన్నారు. బాణసంచా నిల్వ చేసే ప్రదేశాలకు దూరంగా నివాస ప్రాంతాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. పిల్లలు పటాకాలు కాల్చేటప్పుడు వారిని ఎప్పుడూ ఒంటరిగా వదలవద్దు అని అన్నారు. ప్రమాదకరమైన బాణసంచా జోలికి వెళ్లక పోవటం ఉత్తమం అని పేర్కొన్నారు. శానిటైజర్ పూసుకొన్న చేతులతో టపాసులు ఎట్టిపరిస్థితుల్లోనూ కాల్చొద్దు అని జాగ్రత్తలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బోర్డు డైరెక్టర్ కె. రవిబాబు, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## వైకాపాది రాజకీయ దిగజారుడుతనం

◆ కులాల కుంపట్లు రాజే యాలనుకోవడం రాక్షస మనస్తత్వం

◆ గుణపాఠం చెప్పినా బుద్ధి మారలేదు

◆ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

పాలకొల్లు అక్టోబర్ 19 వుదయం ప్రతినిధి నెల్లూరు ఘటనకు కుల రంగు పులిమి వైకాపా విష ప్రచారం చేయడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి, దివాళా కోరుతనానికి పరాకాష్ట అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.. ఆదివారం ఆయన పాలకొల్లులో మీడియాతో మాట్లాడారు. నెల్లూరు ఘటనకు కుల రంగు పులిమి.. అక్కడి శవ రాజకీయాల సృష్టించి ఆ మంటల్లో చలికాచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఇద్దరు వ్యక్తిగత గొడవలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆ రెండు కులాలకు ఏమిటి సంబంధం..? అని ఆయన నిలదీశారు. నిందితుడ్ని, అతని తండ్రిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపించిందన్నారు. బాధిత కుటుంబానికి వెన్నుదన్నుగా నిలచిందన్నారు. వాస్తవాన్ని వక్రీకరించి వైకాపా అవాకులు చావాకులు పేలడం కుల రంగు పూలమాలనుకోవడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కోడి గుడ్డు కి.. బోడి గుండుకి ముడి పెట్టినట్టు వైకాపా వికృత చేష్టలను, దిగజారుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కాపులపై వైకాపా వలకబోస్తోన్న మొసలి కన్నీరు చూసి ఆ సామాజిక వర్గీయులే నివ్వెరచేశారు పోతున్నారని ఎద్దేవా చేశారు. అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ కాపులకు చేసిన మేలు కాపుల గుండెల్లో ఉందన్నారు..కాపులకు రాజకీయ అధికారంలో అత్యధిక భాగస్వామ్యం కల్పించిన పార్టీ.. తెలుగుదేశమే అన్న సంగతి గణాంకాలు తీస్తే వాస్తవాలు వెల్లడవుతాయని రామానాయుడు స్పష్టం చేశారు. పేటీఎం బ్యాచులతో, పెయిడ్ ఆర్టిస్టులతో సాక్షి మీడియాతో కులాల మధ్య చిచ్చు రగల్చటం దేశద్రోహ నేరం కన్నా దారుణమన్నారు.

## 2003 డీఎస్సీ వారికి పాత పింఛను అమలుకు మంత్రి సత్యకుమార్ హామీ: ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి.

ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, (వుదయం ప్రతినిధి) 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన అందరికీ మెమో 57 అమలు చేసి పాత పెన్షన్ త్వరలో అమలు చేసే విధంగా ముఖ్యమంత్రితో చర్చిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చినట్లు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములుపేట లోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం 2003 డీఎస్సీ ఉద్యోగులు తమకు పాత పింఛను అమలు విషయమై ఒంటేరు శ్రీనివాసులరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ శనివారం ఉండవల్లిలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మెమో 57 అమలు మీద ముఖ్యమంత్రికి వివరించి ముఖ్యమంత్రి చేత ప్రకటన ఇప్పించారని చెప్పారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛను అమలు కోసం మంత్రివర్యులు సత్యకుమార్ కృషి చేస్తున్నారని చెప్పారు. అనంతరం ఆయన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో ఫోన్లో 2003 డీఎస్సీ ఫోరం సభ్యులతో మాట్లాడించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్ మీటింగ్ మొదలు అయ్యే ముందు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తనని కలిసి మెమో 57 అమలు చేయాలని వివరించడం, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి ఇచ్చిన లేఖను ముఖ్యమంత్రి సర్క్యులేట్ చేసిన అంశాన్ని గుర్తు చేయడం ఈ అంశం మీద ముఖ్యమంత్రికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్ మీటింగ్ లో ప్రత్యేకంగా వివరించి, సుప్రీం కోర్టు తీర్పు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉత్తర్వులు, ఇతర పదిహేడు రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాన్ని ముఖ్యమంత్రికి తెలియజేశారని వివరించారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సాను కూలంగా స్పందించి ఆయన సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు త్వరలో మెమో 57 ను అమలు చేస్తామని పత్రికా ముఖముగా చెప్పడం జరిగిందని, అలానే మరో నెలలో దీని మీద మంత్రివర్గ ఉపసంఘంతో చర్చిస్తామనీ ఆయన వివరించారు. తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, గ్రూప్ ఆఫ్ మినిస్టర్ లకు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి లకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత రాజ్యాంగ మూల స్తంభాలపై జరిగిన దాడి




కడప అక్టోబర్ 19 వుదయం న్యూస్బిఆర్ గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగ మూల స్తంభాలపై జరిగిన దాడిగా చూడాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ తెలిపారు.

ఆదివారం కడప నగరంలోని ఓల్డ్ రిమ్స్ లో ఉన్న బీసీ భవన్ లో కడప జిల్లా పౌర సమాజం ఆధ్వర్యంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి వ్యతిరేకంగా సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్ హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ బీ. ఆర్. గవాయిపై జరిగిన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన శారీరక దాడి కాదు ఇది భారత రాజ్యాంగం యొక్క మూల స్తంభాలపై, ముఖ్యంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యొక్క సమానత్వం, స్వేచ్ఛ మరియు సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలపై జరిగిన భావజాల దాడి. ఈ సంఘటన రాజ్యాంగపరమైన అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిపై జరిగినప్పటికీ, మన సమాజంలో కులతత్వం ఎంత లోతుగా పాతుకుపోయిందో, అది ఎంత సున్నితమైనదో, ఎంత ప్రమాదకరమైన దో సంఘటన స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించమని దాడి చేస్తూ హెచ్చరిక ఇవ్వడం దేనికి సంకేతమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సాక్షాత్తు భారత ప్రధానమంత్రి భారత్ వికసిత్ సభలో మాట్లాడుతూ దేశం వికసించాలంటే రాజ్యాంగం ఏకైక అడ్డంకి అని చెప్పడం ఆంతర్యం ఏమిటో ప్రజలందరూ అర్థం చేసుకుంటే గవాయిపై జరిగిన దాడి అర్థమవుతుందన్నారు. ఈరోజు బిజెపి చేస్తున్నటువంటి కుట్రలను ప్రజలందరూ అర్థం చేసుకొని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎంతోమంది ఆర్థిక నేరస్థులు ఉన్నారని వీరందరూ స్విస్ బ్యాంకులో నల్లధనాన్ని పోగు చేసుకున్నారని ఎలక్షన్స్ కు ముందు మాట్లాడిన మోడీ ఒక రూపాయి కూడా నల్లధనాన్ని వెనక్కి తీసుకురాలేదన్నారు. నాడు మోడీ చెప్పిన నల్లధనం 60 లక్షల కోట్లు అయితే ఈరోజు అది 90 లక్షల కోట్ల రూపాయలు ఉందన్నారు మరి ఈ డబ్బును ఎప్పుడు వెనక్కి తెస్తారు మీరు ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన మాటను ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ బిజెపిలు ఏ ఒక్క రోజైనా రైతులకు గిట్టుబాటు ధర గురించి మాట్లాడారా స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తర్వాత ఒక ఉద్యమమైన చేశారా అసలు భారత జాతీయ జెండాను 2022 వరకు గౌరవించని ఏకైక ఒక సమస్త ఉంది అంటే అది బిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీలే అని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దుర్మార్గంగా వ్యవహరించే టువంటి వీరికి భారత ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లాయర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడని భారతదేశంలో ఏదైనా పార్టీ ఉందా అంటే అది బిజెపి ఆర్ఎస్ఎస్ లే అని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ బిజెపిలు భారత్ వికసిత్ కోసం పనిచేయడం లేదు కేవలం ఆదాని అంబానీలను వికసింప చేయడానికి కోసం మాత్రమే పనిచేస్తున్నాయని భారత దేశ ప్రజల శ్రమను ఆర్థిక దోపిడీని చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ గవాయిపై జరిగిన దాడి భారతదేశంలో ప్రత్యామ్నాయ భావజాలంపై జరిగిన దాడిగా కనిపిస్తుంది అన్నారు. డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపిలుమతోన్మాదాన్ని పెంచి పోషించడంతోపాటు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశాన్ని కాషాయ రంగుగా మార్చాలని కంకణం గట్టుకొని బిజెపి ఆర్ఎస్ఎస్ లో పనిచేస్తున్నాయన్నారు. దేశంలో అడుగడుగునా మనువాద దుర్మార్గాలను వికసింప చేయడం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందడం అంటే గుజరాతీలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మోడీ అమిత్యాలు వ్యవహరిస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ బి ఆర్ గవాయి పై జరిగిన దాడి రాజ్యాంగ నైతికతపై జరిగిన దాడిగా చూడాలన్నారు రాజ్యాంగం యొక్క రూపకల్పన ఎంత పటిష్టంగా ఉన్నప్పటికీ అది అమలు చేయబడే సామాజిక నిర్మాణం ఇప్పటికీ మనువాద ఆధిపత్యంతో నిండు ఉందని తెలిపారు. లెనిన్ ప్రసాద్ మాట్లాడుతూ బి ఆర్ గవాయిపై జరిగిన దాడి దేనికి ప్రతిఘటనగా కనిపిస్తుందో ప్రజలందరూ అర్థం చేసుకోవాలని తెలిపారు ఒక దళిత వ్యక్తి దేశ అత్యున్నత న్యాయమూర్తి కావడం అనేది రిజర్వేషన్ల ద్వారా సాధ్యమైన సామాజిక చలనం యొక్క సంకేతం అన్నారు. అయితే ఈ దాడి సామాజిక చలనం సామాజిక గౌరవం గా మారలేదని అనడానికి ఈ దాడి సంఘటనే నిదర్శనమని ఇదే చేదు నిజాన్ని వెల్లడిస్తున్నారు. జస్టిస్ గవాయిపై జరిగిన దాడి సామాజిక అసమానత ఇంకా ఎంత బలంగా ఉందో రుజువు చేస్తుందన్నారు అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో కూర్చున్న వారికి కూడా సామాజిక గౌరవం లభించకపోవడం మనం ఇంకా సామాజిక ప్రజాస్వామ్యం యొక్క లక్ష్యాన్ని చేరుకోలేదని సూచిస్తుంది అన్నారు. సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలన్నారు. ఈ దాడిని ప్రతిఘటించడం అంటే గవాయికి మద్దతు ఇవ్వడం మాత్రమే కాదు దేశం యొక్క రాజ్యాంగ ఆత్మను సామాజిక న్యాయం యొక్క ఆదర్శాన్ని కాపాడుకోవడానికి అంబేద్కర్ యొక్క దృష్టిని పునర్గాడించడమే అవుతుందన్నారు. డాక్టర్ మల్లెల భాస్కర్ మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి భారత సమాజం యొక్క అంతర్గత వైరుధ్యాలను బట్టబయలు చేసిందన్నారు ఇది సామాజిక మార్పు మరియు న్యాయం కోసం అంబేద్కర్ ఆలోచన విధాన పరుల యొక్క నిరంతర పోరాటం యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తుందన్నారు. రాజ్యాంగం యొక్క ఆదర్శాలు న్యాయస్థానాల గోడలలో మాత్రమే కాకుండా ప్రతి పౌరుడికి మనసులో కూడా బలంగా నాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశం హిందువుల దేశంగా బిజెపి ఆర్ఎస్ఎస్ లో భావిస్తూ మతోన్మాదాలను ప్రేరేపిస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగంలో బహుళత్వాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు ప్రజాస్వామ్య సమానత్వాన్ని పెంపొందించే దిశగా ప్రజలందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నగర్ కార్యదర్శిలు ఎన్ వెంకట శివ రామ్మోహన్ ఎల్ఐసి నాయకులు రఘునాథరెడ్డి సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లా కుమారస్వామి ఎన్జీవో నాయకులు రాజశేఖర్ శ్రీనివాసులు, కేస్టెడ్ .

# అంతర్జాతీయ ప్రమాణాలతో

- నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





మధిర,అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.

నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# కానిస్టేబుల్ ను చంపిన రియాజ్ ను ఎన్కౌంటర్ చేయాలి

♦ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్



కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) విధి నిర్వహణలో ఉన్న రక్షకభటుడిని అత్యంత రాక్షసంగా పొడిచి చంపిన హంతకుడు రియాజ్ ను వెంటనే ఎన్కౌంటర్ చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువైన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొనడం తీవ్ర విచారకరం పాత నేరస్తుడిని విచారించేందుకు తీసుకు వెళుతుండగా శుక్రవారం నడి రోడ్డుపై విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి చంపడం రాష్ట్ర పోలీసు యంత్రాంగానికే సవాలుగా మారింది ఇది కూడా ఎక్కడో అడవి ప్రాంతంలోనో లేక మారుమూల పల్లెల్లో చోటు చేసుకున్నది అంటే సరే కానీ నిజామాబాద్ మహా నగరంలో నడి రోడ్డుపై ఇంతటి దారుణం చోటు చేసుకుంది అంటే రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది అసలు ఆ నిందితుడికి మారణాయుధాలు ఎలా లభ్యమయ్యాయి.. ఇంతకుముందు ఇంకా ఎంతమందిని ఈ విధంగా చంపాడు..? వెలుగులోకి రాని కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయో..? అన్ని కూడా వెలికి తీసి ఇంతటి క్రూరమైన మనస్తత్వం కలిగిన హంతకులను రాష్ట్ర పోలీసు యంత్రాంగం స్పందించి వెంటనే ఎన్కౌంటర్ చేయాలని ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తూ హంతకులకు మద్దతిస్తే సమాజంలో శాంతిభద్రతలకు మరింత విఘాతం కలుగుతుందని ప్రజల భద్రత అయోమయంలో పడుతుందన్నారు విధి నిర్వహణలో ఉన్న ఒక యువ కానిస్టేబుల్ ప్రమోద్ ను చంపడమే కాకుండా మరో ఎస్సై ని కూడా చంపేందుకు ప్రయత్నం చేసిన రియాజ్ ను ఇప్పటికి పట్టుకోకపోవడం ఆందోళన కలిగిస్తున్నదని దీనికంతటికి రాష్ట్ర ప్రభుత్వపు ఓటు బ్యాంకు కారణమనే భావనలో తెలంగాణ సమాజం ఆలోచిస్తున్నదని ఘటన జరిగి ఇంత సమయం గడిచినా కూడా రియాజును పట్టుకోకపోవడం ఎన్కౌంటర్ చేయకపోవడం అనేది ఓటు బ్యాంకు రాజకీయాలకు పరాకాష్టగా భావించాల్సి ఉంటుందన్నారు రోడ్డుపై పిల్లి చనిపోతేనో లేక కుక్క చనిపోతేనో స్పందించే జంతు ప్రేమికులు ఉన్నారు కానీ విధి నిర్వహణలో అత్యుత్తమ కర్తవ్యం నిర్వహిస్తున్న ఒక కానిస్టేబుల్ హత్యకు గురైతే స్పందించేందుకు మనసు రాకపోవడం విచిత్రం అటు ఉద్యోగ సంఘాలు కానీ ఇటు తోటి పోలీసు సంఘాలు కానీ మానవ హక్కులు కానీ స్పందించకపోవడం చాలా బాధాకరం అన్నారు చేతిలో మారణ ఆయుధాలు ధరించి తిరుగుతున్న వ్యక్తికి ఉగ్రవాదిని మించిన క్రూరమైన మనస్తత్వం ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని హంతకుడి కులం లేక మతం చూసి భయపడకుండా జరిగిన దుర్మార్గాన్ని ముక్తకంఠంతో ఖండించాలని జరిగిన దారుణానికి జవాబు చెప్పాలని బాధితులకు బాసటగా నిలవాలని అదే మానవ ధర్మం అన్నారు కర్తవ్య నిష్ఠలో ప్రమోద్ ఆదర్శంలి..! ప్రాణాలకు తెగించి కర్తవ్య నిష్ఠ నిర్వహిస్తున్న ప్రమోద్ అనే కానిస్టేబుల్ పోలీస్ యంత్రాంగానికి ఆదర్శం అని నేరస్తులను పట్టుకోవడంలో ప్రమోద్ చేసిన సాహస చర్య పోలీసులందరికీ మార్గదర్శకం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలిలి..! విధి నిర్వహణలో ఉన్న ప్రమోద్ ను అత్యంత క్రూరంగా చంపడం తీవ్రంగా కలచి వేస్తున్న అంశం ఆ కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నాం ఒక నరహంతకుడి చేతిలో హత్యకు గురైన ప్రమోద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ఉగ్రవాద మనస్తత్వం కలిగిన నరహంతకుడు రియాజ్ ను ఎన్కౌంటర్ చేయడమే ప్రమోద్ కు నివాళి అని అన్నారు విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడిన ప్రమోద్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తెలిపారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

♦ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ పల్లి పట్టణాల్లో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల ఆదేశాల మేరకు ఆదివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కజొన్నను తక్కువ ధరలకు దళారులకు అమ్మి మోసపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ కమెట్పల్లి మార్కెట్ యార్డులలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన ధరకు ధాన్యాన్ని విక్రయించుకొని లాభాలు పొందాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# షూటింగ్ బాల్ లో జాతీయస్థాయి సెలెక్ట్ ఊరుకొండ పేట విద్యార్థి సోయల్



ఊర్కొండ న్యూస్ 19 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన md సోయల్ అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ అకాడమీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. వచ్చేనెల 4 ఉత్తర ప్రదేశ్ లో జరిగే షూటింగ్ బాల్ జాతీయస్థాయిలో పాల్గొంటాడు

# బాధిత కుటుంబాలను పరామర్శ

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి





వెల్దండ అక్టోబర్ 19 (వు దయం ప్రతినిధి) మండలం పరిధిలోని చేర్కూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిక్షపతి మాతృమూర్తి శంకరమ్మ .అలాగే అదే గ్రామానికి చెందిన గాజుల విరభద్రయ్య కుమారుడు మహేశ్వరం ప్రమాదవషాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి వెళ్లి ఆ వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబానికి పరామర్శించినారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా, మాజీ ఎంపీటీసీ నిరంజన్,బచ్చలకూర శ్రీను, మైనయ్య, సత్యం, గొడుగు యాదయ్య,కొండల్ యాదవ్, వెంకటయ్య,ఆలీ,ఆనంద్,గాండ్ల జంగయ్య, చర్కా కొండల్, రామచంద్రయ్య బర్కం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ డిగ్రీ కాలేజ్నవై నిర్మాణానికి ఫండ్స్ రిలీజ్ అయినందుకు పాలాభిషేకం



ధన్వాడ అక్టోబర్ 19 ( వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్రంలోని ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్మాణానికి ఫండ్స్ రిలీజ్ అయినందుకు దాదాపు 6 కోట్ల 10 లక్షల రూపాయలు డబ్బులు విడుదల అయినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు శివకుమార్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం చేశారు మరియు కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరహరి ఉంగరాల వెంకట్ రెడ్డి సుధాకర్ రెడ్డి శివాజీ రాఘవేందర్ చంద్రయ్య తోపాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నేతలు



కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దుంపేట్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త తునికి భూమయ్య కుమారుడు ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడగా ప్రతిమ హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి రావడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి నరెడ్ల రవి కాసోజీ ప్రతాప్ కల్లెడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ న్యాయవాదుల సదస్సులో ఆకుల భారతి దంపతులకు ఘన సన్మానం



తిరుపతి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి). తిరుపతి స్థానిక యూత్ హాస్టల్ నందు జూనియర్ అడ్వకేట్ సమ్మిట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షణ మరియు బహుజన వాదానికి సంబంధం వంటి పలు అంశాల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా హై కోర్టు న్యాయవాది , హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ క్రైమ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భారతి దంపతులకు ఘనంగా సన్మానం చేశారు, ఈ సమావేశానికి అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు, హై కోర్టు న్యాయవాది గోళ్ళ శశికుమార్, హై కోర్టు న్యాయవాది వెంకటరమణ, న్యాయవాది హ్యూమన్ రైట్స్ అసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఫణేంద్ర , హ్యూమన్ రైట్స్, ఆర్ టీ ఐ నేషనల్ కన్వీనర్ కేశవులు , జై గౌడ్ సంఘ యూత్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఉమేష్ గౌడ్ , ఆకుల నవీన్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త జానకి రామన్ మరియు న్యాయ విద్యార్థులు నాగార్జున ,అవునూరు పుష్ప లత,అవునూరు మీనాకుమారి, పవిత్ర, చందన, పాల్, శరత్ , లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో జూనియర్ అడ్వకేట్స్ సమ్మిట్ నీ పెద్ద ఎత్తులో నిర్వహిస్తామని తెలియజేశారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత మట్ట వెంకటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



వెల్దండ అక్టోబర్ 19 (వు దయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు కార్యకర్తలు యువజన సంఘాలు అభిమానులు వెంకటయ్య గౌడ్ పేరుపైన కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వెంకటయ్య గౌడ్ దర్శించుకొని స్వామివారికి మొక్కులు బితీర్చుకున్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం చారి, రషీద్, పుల్లయ్య, తిరుపతి రెడ్డి, భరత్ గౌడు, వెంకట్ నాయక్ తో పాటు పలువురు నాయకులు యువకులు పాల్గొన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ నుండి బోరు పంపు సెట్టు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ధన్వాడ మండలం అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): ధన్వాడ మండల కేంద్ర పరిధిలోని కిష్టాపూర్ గ్రామ శివారులో ఆదివారం ఎస్సీ కార్పొరేషన్ నుండి బోరు మోటార్స్ పంపుసెట్ ప్రభుత్వ నుండి పంపిణీ చేసిన పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి ప్రభుత్వం ఎస్సీలకు భూమి పంపిణీ చేసి వాళ్లకు ప్రభుత్వం తరఫున పేదవాళ్ల కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం బోరు పంపు చట్లు పంపిణీ చేయించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 23 పంపు చెట్ 48 మంది ఎస్సీలకు 24 లక్షల 58 వేల 800 రూపాయలు పంపిణీ చేశారు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కాళ్లు సన్న బియ్యం రెండు లక్షల రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ఎన్నో పథకాలు తెచ్చిందని పది సంవత్సరాలు ఉండి టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు ప్రజలకు ఏమి చేయలేదని ఆమె అన్నారు ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి అన్ని విధాలు కాదు అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్ ఎమ్మార్వో సింధుజ ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి కరెంటు సందీప్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వసంత మార్కెట్ చైర్మన్ శివారెడ్డి మండల అధ్యక్షుడు నరహరిఉంగరాల వెంకట్ రెడ్డి రాజేందర్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి ఒగ్గు రాజు సూర్యమోహన్ రెడ్డి ఈరన్న సుధాకర్ రెడ్డి తో పాటు మహిళలు తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

-ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయాలు చేసుకోవాలి
-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు
-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి



కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల ఆదేశాల మేరకు ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తొ కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కజొన్నను తక్కువ ధరలకు దళారులకు అమ్మి మోసపోకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొంది లాభాలు ఆర్జించాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కిచెన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ


## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కిచెన్ షెడ్ నిర్మాణానికి ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే విద్యార్థులకు వంట చేయడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్ని గ్రామ నాయకులు జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వ తీసుకెళ్లి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా ఆదివారం భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పైడుమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మద్రిపల్లి జనార్ధన్ పోతుగంటి శంకర్ బొల్లె నర్సయ్య ముక్కెర లింబాద్రి పుల్లూరు వెంకటేష్ గౌడ్ పడాల లచ్చన్న కృష్ణారెడ్డి మహిపాల్ రెడ్డి ఆశిరెడ్డి రాజేష్ నెమిల్ల రామ్మోహన్ దుంపల అశోక్ దొమ్మటీ నరేందర్ దొమ్మాటీ తిరుపతి పెద్ది సత్యం కాశిరెడ్డి శేఖర్ అక్షయ్ సోహెల్ మోహన్ రెడ్డి గౌతమ్ మ్యకల శ్రీనివాస్ కొంతం నవీన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ న్యాయవాదుల సదస్సులో అర్థాల కేశవులు దంపతులకు ఘన సన్మానం

-న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు సమక్షంలో అపూర్వ గౌరవం.



తిరుపతి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి). తిరుపతి స్థానిక యూత్ హాస్టల్ నందు జూనియర్ అడ్వకేట్ సమ్మిట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షణ , సామాన్యులకు చట్టం, న్యాయం మీద అవగాహన వంటి పలు అంశాల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా కే సెవెన్ ఇన్ఫోటెక్ సీ ఈ ఓ , ఆర్టీఐ జాతీయ డైరెక్టర్, మానవ హక్కుల జాతీయ కన్వీనర్ అర్థాల కేశవులు దంపతులకు ఘనంగా సన్మానం చేశారు, ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోళ్ళ శశి కుమార్, హై కోర్టు న్యాయవాది ఆకుల భారతి, హై కోర్టు న్యాయవాది వెంకటరమణ, న్యాయవాది హ్యూమన్ రైట్స్ అసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఫణేంద్ర, జై గౌడ్ సంఘ యూత్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఉమేష్ గౌడ్, ఆకుల నవీన్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త జానకి రామన్ మరియు న్యాయ విద్యార్థులు నాగార్జున ,అవునూరు పుష్ప లత,అవునూరు మీనాకుమారి, పవిత్ర, చందన, పాల్, శరత్ , లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో జూనియర్ అడ్వకేట్స్ సమ్మిట్ నీ పెద్ద ఎత్తులో నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# సంపాదకీయం


## సరైన జాగ్రత్తలతో ఆస్టియోఫోరెసిస్ అదుపు

'ఆస్టియోఫోరెసిస్' అనబడే వ్యాధిని "బోలు ఎముకల వ్యాధి"గా వ్యవహరిస్తారు. సాధారణంగా ముసలితనంలో ఎముకలు మెత్తబడడం, పెలుసుగా మారడాన్ని ఆస్టియోఫోరెసిస్ వ్యాధిగా అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 50 ఏళ్ళకు పైబడిన ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక్కరు (అనగా 33.33 శాతం), ప్రతి ఐదుగురు పురుషుల్లో ఒక్కరు (అనగా 20 శాతం) ఆస్టియోఫోరెసిస్ అనబడే ఎముకల బలహీనత వ్యాధితో బాధ పడడం జరుగుతున్నది. ఆస్టియోఫోరెసిస్ వ్యాధి బారిన పడిన వ్యక్తులకు అతి చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోయే దుస్థితి వస్తుంది. ఇలాంటి వయోవృద్ధుల ఎముకలు విరిగితే ప్రాణ భయం, తీవ్ర నొప్పి, ఇతరులపై ఆధారపడే జీవితం, అంగవైకల్యాలతో పాటు దీర్ఘకాల వైద్యం అవసరం అవుతాయి. ప్రపంచ బోలు ఎముకల వ్యాధి దినం: ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 9 మిలియన్ల ఫ్రాక్చర్లు జరుగుతున్నాయని అంచనా వేశారు. ఎముకల బలహీనతకు సంబంధించిన ఆస్టియోఫోరెసిస్ వ్యాధి పట్ల అవగాహన, నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స విధానం లాంటి అంశాల పట్ల సామాన్య జనానికి అవగాహన కల్పించడానికి ప్రతి ఏట ప్రపంచ దేశాలు 20 అక్టోబర్ రోజున 'ప్రపంచ బోలు ఎముకల వ్యాధి లేదా ఆస్టియోఫోరెసిస్ దినం' పాటిస్తారు. ప్రతి ఏట 'ఇంటర్నేషనల్ ఆస్టియోఫోరెసిస్ ఫౌండేషన్ (ఐఓయఫ్)' సౌజన్యంతో 'ప్రపంచ ఆస్టియోఫోరెసిస్ దినం' నిర్వహించబడుతున్నది. 20 అక్టోబర్ 1996న 'యుకె నేషనల్ ఆస్టియోఫోరెసిస్ సొసైటీ' ప్రారంభమైన రోజుకు గుర్తుగా 'వరల్డ్ ఆస్టియోఫోరెసిస్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది.

ఎముకల ఆరోగ్య ప్రధాన సూత్రాలు: ప్రతి దినం క్రమం తప్పకుండా ఎముకల పటిష్టతకు సంబంధించిన వ్యాయామాలు చేయడం మరిచిపోవద్దు. బరువులు ఎత్తడం, కండరాల పటిష్టతకు సంబంధించిన వ్యాయామాలు నిపుణుల సూచనల మేరకు చేయాలి. ఎముకల పటిష్టతకు ఉపకరించే కాల్షియం, విటమిన్– డి, ప్రోటీన్లు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. ప్రతి రోజు ఉదయం సూర్యరశ్మి ఉన్న ప్రదేశంలో ఉండడంతో విటమిన్–డి మెండుగా దొరుకుతుంది. శరీర బరువును అదుపు చేయడం, పొగ త్రాగడాన్ని నిరోధించడం, ఆల్కహాల్ అతి సేవనాన్ని తగ్గించడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం చేయాలి. బోలు ఎముకల వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యుల చరిత్ర, ఇతర వ్యాధులకు సంబంధించిన మందులు వాడడంతో కూడా కొన్ని సమయాల్లో ఆస్టియోఫోరెసిస్ రావచ్చని తెలుసుకోవాలి. ఆస్టియోఫోరెసిస్‌ను అదుపు చేయడం, వైద్యం అందించడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, తరుచుగా పరీక్షలు చేసుకోవడం లాంటి చర్యలు సత్వరమే తీసుకోవాలి. ఆస్టియోఫోరెసిస్‌ను అదుపు చేయడానికి ఆహార నియమాలు పాటించడం, స్థూలకాయం రాకుండా చూసుకోవడం, వ్యాధిగ్రస్థులు తగు చికిత్సలు చేయించడం ఉత్తమ మార్గాలని గమనించాలి. ప్రపంచ ఆస్టియోఫోరెసిస్ దినం–2025 ఇతివృత్తం: వరల్డ్ ఆస్టియోఫోరెసిస్ డే–2025 ఇతివృత్తంగా 'ఇది ఆమోదయోగ్యం కాదు (ఇట్స్ అన్‌ఆక్సెప్టబుల్)' అనబడే అంశంతో అవగాహనలు కల్పిస్తున్నారు. మిలియన్ల వయోవృద్ధులు బాధ పడుతున్న ఆస్టియోఫోరెసిస్ వ్యాధి తగు జాగ్రత్తలతో నివారించదగినదని నమ్మాలి. ఈ వ్యాధి బారిన పడిన కుటుంబ పెద్దలు దీర్ఘకాలిక చికిత్సలు తీసుకోవలసి రావడంతో కుటుంబం ఆర్థిక సామాజికంగా చిద్రమై పోతుందని గుర్తుంచుకోవాలి. 1990తో పోల్చితే 2050 నాటికి ఎముకల బలహీనతలతో జరిగే ఫ్రాక్చర్లు పురుషుల్లో 310 శాతం, స్త్రీల్లో 240 శాతం పెరుగవచ్చని అంచనా. పట్టణీకరణ పెరగడం, వృద్ధుల జనాభా పెరగడంతో ఆస్టియోఫోరెసిస్ తీవ్రత అధికం అవుతుంది. ఆస్టియోఫోరెసిస్ వ్యాధిగ్రస్థుల్లో 60 శాతం వరకు సహాయకులు అవసరం కావడం, 20 శాతం దీర్ఘకాలిక వైద్యం తీసుకోవలసిరావడం జరుగుతుంది. ఆస్టియోఫోరెసిస్ వ్యాధి పట్ల లోతైన అవగాహన కలిగి ఎముకల పటిష్టతకు గట్టి పునాదులు వేసి, ఎముకలు విరిగిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎముకల పటుత్వంతో కూడిన ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యమని భావించి నవ్య జీవనశైలితో నవ్వులను పంచుతూ, నాణ్యమైన జీవితాన్ని కడదాకా ఆశ్వాదిద్దాం.

# పౌష్టికాహారంతో ఎముకలకు పటుత్వం

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బలవర్ధక మైన ఆహారం తీసుకోక పోవడంతో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వం కూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తు తున్నాయి. ముఖ్యంగా అస్టియో పొరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకలు పెళుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవు తున్నారు. ఎక్కువగా వృద్ధులకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ నేపథ్యంతో ఆస్టియో పొరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రతిఏటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ ఆస్టియో పొరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటు లోకి రావటంతో శారీరక శ్రమ తగ్గింది. దీనికితోడు బలవర్ధకమైన ఆహారం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేక పోవడంతో వ్యాధిగ్రస్థుల సంఖ్య నానాటికీ పెరుగు తున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమితం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి (ఆస్టియో పొరోసిస్) అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50%–%60 ఏళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 ఏళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం. వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 ఏళ్లు పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. విటమిన్ డీ లోపం, కాల్షియం తక్కువగా తీసుకోవడం, రుతు స్రావం తొందరగా ఆగిపోవడం, జన్యుపరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలక



పోవడం, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి'కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది. సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి సూర్యరశ్మి తగలక పోవటం, ఏసీలోనే ఎక్కువ సేపు గడపటం వల్ల కూడా ఆస్టియో పొరోసిస్ వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గతంలో లాగా శారీరక శ్రమ తగ్గింది. ఇందువల్ల గ్రామీణ ప్రాంతాల వారు కూడా ఈ వ్యాధికి ఎక్కువగా గురవు తున్నారు. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోక పోవడం, హైపో థైరాయి డిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించు కోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కీమోథెరపి చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేక పోవడం, రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్నచిన్న దెబ్బలకే విరిగి పోతుంటాయి. గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగి పోతుంటాయి. బోలు ఎముకలు వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం, శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషి కదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియం ఉండే ఆహార పదార్థాలతో పాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడక బెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చి క్యారెట్, ఉడకబెట్టిన క్యాలీఫ్లవర్ తీసు కోవాలి. ఉడకబెట్టిన బెండ, బటానీలు, సోయాబీన్స్, ఉడక బెట్టిన పాలకూర, స్వీట్ పొటాటో తరచూ తీసుకోవాలి. ఖర్జూరం, కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూ తీసుకోవాలి. బాదం పప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది. ప్రధానంగా జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్త పడాలి. వ్యాధికి గురి కాకుండా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. యువతీ యువకులు మద్యపానం, ధూమ పానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. వ్యాధిగ్రస్థులు దృఢమైన ఎముకల కోసం, పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. తృణ ధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడాన్ని నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్, హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటు లోకి వచ్చాయి. ఇంజక్షన్లతో పాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 45 ఏళ్లపైబడ్డ వారు తప్పని సరిగా ఎముకల పరీక్ష చేయించు కోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తులో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పని సరిగా పాటించాలి. వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు. వ్యాధిపై అవగాహన పెంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు ఎముకల పటుత్వ పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని త్వరగా గుర్తించి, చికిత్స చేయించు కోవాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అలనాటి మేటి చిత్ర రాజం దీపావళి




దీపావళి అనగానే వెంటనే స్ఫురణకు వచ్చేది ఆరు దశాబ్దాల క్రితం నాటి చిత్ర రాజం. ఈ చలనచిత్రంలో నందమూరి తారక రామారావు, సావిత్రి, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి, రమణారెడ్డి, ఎస్వీ రంగారావు, కాంతరావు తదితరులు నటించారు. ఈ చిత్రానికి ఎస్. రజనీకాంత్ దర్శకత్వం వహించగా, 1960లో ఈ సినిమా విడుదలైంది. కార్తీకమాసం ప్రారంభానికి ముందు వచ్చే ఆశ్వయుజ కృష్ణ అమావాస్య దీపావళి అమావాస్యగా అంతకుముందు రోజు నరకపీడ వదిలిన నరక చతుర్దశి దినంగా జరుపుకుంటాం. దీపావళి పండుగ రావడానికి కారణం నరకవధ ప్రధాన మైనది. నరకు డు విష్ణు భక్తులను పెట్టే బాధలను, శ్రీకృష్ణుడి లీలను చూపుతూ ఈ సినిమా సాగుతుంది. సమయా సమయాలు పాటించక, సమయం కాని సమయంలో సంగమిస్తే, దేవతలకు కూడా దుష్ట స్వభావులైన పిల్లలే పుడతారని దీపావళి సినిమా ద్వారా గ్రహించ వచ్చును. హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహమూర్తి ఆగ్రహం చల్లారకుం డా ఉన్న స్థితిలో వరహామూర్తికి, భూదేవికి పుట్టిన సంతానమే నరకుడు. నరకుడు జన్మించిన సమయంలోనే భూదేవికి, శ్రీమహావిష్ణువు, తన చేతులతో నరకుని వధించనని మాట ఇస్తాడు. దీపావళి సినిమా ప్రారంభంలో నరకుడు (ఎస్వీ రంగారావు) ఘోర తపస్సుకు మెచ్చి పరమ శివుడు సాక్షాత్కరిస్తాడు. నరకుడు పరమశివుని భక్తితో స్తుతి చేసి, అమరులపై విజయం, మరణం లేకుండా చిరంజీవిగా రెండు వరాలు కోరుతాడు. పరమశివుడు నీ తల్లి తప్ప నిన్ను ఎవరూ వధించలేరని చెప్పి అంతర్ధానం అవుతాడు. కన్నతల్లి కొడుకుపై కత్తి దూయటం అసంభవం కాబట్టి, తనకు మరణం లేదని భావించిన నరకుడు, తన బలంతో రెచ్చిపోతాడు. దేవేంద్రుని పదవిని బలవంతంగా ఆక్రమిస్తాడు. ఇంకా దేవమాత అయిన అదితి దగ్గర నుండి చెవి కుండళాలు చేజిక్కుంచు కుంటాడు. సాధు జనులను భాదిస్తూ, తాను ఆనందిస్తూ ఉంటాడు. కృష్ణ భక్తులను బాధిస్తూ ఉంటాడు. పేరుకు తగ్గట్టుగానే ప్రజలకు భూలోకంలోనే నరకలోక యాతనలను చూపిస్తాడు.

ద్వారకలో, శ్రీకృష్ణుని (ఎన్టీ.రామారావు) ఆశ్రయంలో ఉన్న నాగదత్తుడి (గుమ్మడి) కూతురు అయిన వసుమతి (ఎస్.వరలక్ష్మి)ని నరకుడు వంచించి తన భార్యగా చేసుకుంటాడు. నారదుని (కాంతారావు) ద్వారా నరకుడి వంచన సత్యభామ (సావిత్రి), శ్రీకృష్ణులకు తెలుస్తుంది. నరకుడిని భర్తగా అంగీకరించిన వసుమతిని, నాగదత్తుడు నరకుని వధించమని చెబుతాడు. దానికి వసుమతి భర్తే తన దైవమని, తాను తన భర్తను చంపలేనని తేల్చి చెప్పడంతో నాగదత్తుడు నిష్క్రమిస్తాడు. కానీ తానే నరకుని చంపబోయి, నరకునికి చిక్కి చెరసాల పాలవుతాడు. అజేయ బలపరాక్రమాలు కలిగిన నరకుడు తన బలగంతో సాధువులను యజయాగాదుల లోని హవిస్సులను తనకే అర్పించాలంటూ, వారిని హింసిస్తూ ఉంటాడు. నరకుడి చావు తన చేతిలో లేకపోవడంతో శ్రీకృష్ణుడు, నారదునితో నరకునికి హితవు చెప్పిస్తాడు. నారదుని హితవుని నరకుడు లెక్కపెట్టడు. ఇంకా రెచ్చిపోయి సాధు జనులను హింసించడం పెంచుతాడు, వారు చేస్తున్న యజ యాగాదులను ధ్వంసం చేయిస్తూ ఉంటాడు. నారదుడి సలహామేరకు వసుమతి తన కొడుకుని, చెరసాలలో ఉన్న తన తండ్రి నాగదత్తుడి దగ్గరకు తీసుకు వెళుతుంది. ఈ విషయం గమనించిన నరకుడు తన కుమారుని వసుమతి దగ్గర నుండి తీసుకుని, వసుమతిని కూడా చెరసాలలో పెడతాడు. ఇంకా నరకుడు శ్రీకృష్ణుని వేషంలో వచ్చి లోకంలో ఉన్న పడచులను అపహరించుకు పోతాడు. ఈ విషయం సత్యభామకు తెలిసి, శ్రీకృష్ణుని నిలదీస్తుంది. కానీ కృష్ణుని మాటలచేత ఆపని కృష్ణుడు చేయలేదని గ్రహిస్తుంది. అయితే ఆపని నరకుడే చేసాడని, నారదునిచేత తెలుసుకున్న సత్యభామ, ఆ నరకుడిని అంతం చేస్తానని నారదుడుకి మాట ఇస్తుంది. ఇక నరకుడు, నాగదత్తుడి కనుగుడ్లు పీకించేస్తాడు. సాధు జనులను హింసించడం కొనసాగిస్తూ ఉంటాడు. శ్రీకృష్ణ సభకు నాగదత్తుడు, అదితి కూడా వచ్చి శ్రీకృష్ణ పరమాత్మతో నరకుని ఆకృత్యాలను మొరపెట్టు కుంటారు. దానితో శ్రీకృష్ణ పరమాత్మ, సత్యభామతో కలిసి నరకునితో యుద్ధానికి వెళతాడు. భూదేవి పుత్రుడైన నరకుడు, భూదేవి అవతారం అయిన సత్యభామ చేతిలో మరణిస్తాడు. నరక బాధలనుండి విముక్తి పొందిన ప్రజలు దీపాలు వెలిగించి, దీపావళి పండుగ చేసుకుంటారు. వర గర్వితుడై, పీడిత బుద్ధితో ప్రజలను నరకయాతన పెట్టిన దుర్మార్గుడు నరకుడు. అందుకే భగవానుడు కన్నతల్లి చేతుతోనే మరణించేలా చేస్తాడు. లోక పీడితంగా మారితే, ప్రకృతిలోని మాతృ స్వభావం సహించదు, ఊరుకోదు. అలాగే నరకుని ఆకృత్యాలు విన్న సత్యభామ అతనిపై యుద్ధం చేస్తుంది. లోకాన్ని రక్షిస్తుంది. అలుకా మానవయా జాలి బూనవయా నరకాధీశ్వరా త్రిలోకజీవ పాలాబీ ఓ దేవా కనలేవా మొర వినవా ఓ దేవా కనలేవా మొర వినవాబీ కరుణా చూడవయా వరమూ జూపవయా మురళీ మోహనా వినీల మేఘశ్యామాబీ కూరిమి గొనుమా ఓ రాజశేఖర కూరిమి తీరకబీ జయ విజయీభవ గోపాలా ప్రతివీర భయంకర బాహుబలాబీ యదుమౌళి ప్రియసతి నేనే నాగీటు దాటి చనజాలడుగాబీ సరియా మాతో సమరాన నిలువగలడాబీ దీనుల పాలీ దైవమందురే మౌనము నీకెల ఓ దేవా లాంటి ఈ సినిమా లోని పాటలు పాతతరం వారికి నిత్య జ్ఞాపకాలే. అలనాటి ఆపాత మధురాలలో దీపావళి తెలుగు పౌరాణిక సినిమా ఒకటి.

# నవ్వుల రారాజు రాజబాబు

పుణ్యమూర్తుల అప్పలరాజు అనగానే ఎవరా అని ఆలోచించ వచ్చు. రాజబాబు అంటే హాస్య నటునిగా తెలియని తెలుగు వారుండరు. రేలంగి, రమణారెడ్డి తరవాత అంతకు మించిన ప్రేక్షక ఆదరణ పొందిన నటునిగా గుర్తింపు పొందారు. తెలుగు సినిమా చరిత్రలోనే అత్యంత గొప్ప హాస్య నటుల్లో ఒకరు రాజబాబు. రెండు దశాబ్దాల తక్కువ వ్యవధిలో ఆయన శిఖర స్థాయిని అందుకున్నారు. దాదాపు 600 చిత్రాల్లో నటించిన రాజబాబు.. తెలుగు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తారు. అప్పట్లో ఆయన దక్షిణాదిన అత్యంత డిమాండ్ ఉన్న కమెడియన్లలో ఒకరు.

రోజుకు రెండు మూడు షిఫ్టుల్లో విరామం లేకుండా పని చేసిన ఘనత ఆయనది. తెలుగు చలనచిత్ర రంగంలో రెండు దశాబ్దాలు హాస్య నటునిగా వెలిగిన రాజబాబు (అక్టోబరు 20, 1935 – ఫిబ్రవరి 14, 1983) "శతాబ్దపు హాస్య నటుడి"గా ప్రసంశలు అందుకొన్న గొప్ప వ్యక్తి. అక్టోబరు 20, 1935 తేదీన పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం లో పుట్టిన రాజబాబు పూర్తి పేరు పుణ్యమూర్తుల అప్పలరాజు. తల్లిదండ్రులు పుణ్యమూర్తుల ఉమా మహేశ్వర రావు, రవణమ్మ. నిడదవోలు లోని పాఠశాల చదువు చదువుతూనే బుర్రకథ నేర్చు కోవడానికి శ్రీ అచ్యుత రామయ్య గారి దగ్గర చేరారు. ఇంటర్మీడియట్ పూర్తయిన తరువాత ఉపాధ్యాయ శిక్షణ కోర్సు ముగించి తెలుగు ఉపాధ్యాయునిగా కొద్దికాలం పని చేశారు. ఉపాధ్యాయునిగా పని చేసేటప్పుడే నాటకాలలో పాలుపంచు కొనేవారు. రాజబాబు డిసెంబరు 5, 1965 తేదీన లక్ష్మీ అమ్ములు ను వివాహమాడారు. వారికి నాగేంద్రబాబు, మహేశ్ బాబు అనే ఇద్దరు సంతానం కలిగారు. ఒక సారి నాటకంలో రాజబాబును చూసిన గరికపాటి రాజారావు (పుట్టిల్లు సినిమా దర్శకుడు) సినిమాలలో చేరమని ఉత్సాహ పరిచారు. దాంతో చెప్పా చెయ్యకనే ఫిబ్రవరి 7, 1960 రోజున మద్రాసు చేరుకొన్నారు. పూట గడవడానికి హాస్య నటుడు అడ్డాల నారాయణ రావు పిల్లలకు ప్రైవేటు చెప్పేవారు. కొన్నాళ్ళ తరువాత అడ్డాల నారాయణ రావు రాజబాబుకి సమాజం సినిమాలో అవకాశం కల్పించారు. మొదటి సినిమా తరువాత"తండ్రులు–కొడుకులు","కులగోత్రాలు","స్వర్ణగౌరి","మంచి మనిషి" మొదలగు చిత్రాలలో అవకాశాలు వచ్చాయి. స్వర్ణగౌరి చిత్రానికి గాను 350 రూపాయలు మొట్టమొదటి పారితోషికంగా స్వీకరించారు. మొదటి చిత్రం విడుదల తరువాత వచ్చిన చిన్న చిన్న పాత్రలలో నటిస్తూనే "కుక్కపిల్ల దొరికిందా", "నాలుగిళ్ళ చావిడి", "అల్లూరి సీతారామరాజు'' మొదలగు నాటకాలు వేశారు. జగపతి ఫిలింస్... వి.బి.రాజేంద్రప్రసాద్ చిత్రం "అంతస్తులు" చిత్రంలో నటించి నందుకు గాను మొట్ట మొదటి సారిగా పెద్దమొత్తం 1300 రూపాయల్ని పారితోషికంగా పొందారు. ఇక వెనక్కు తిరిగి చూసుకో వలసిన అవసరం లేకుండా వరుసగా నిర్మాణ సంస్థలు నిర్మించిన ఎన్నో చిత్రాలలో నటించారు. ఆకాశ రామన్న, సతీ శబరి, ప్రచండ భైరవి, సత్య హరిశ్చంద్ర, సంగీత లక్ష్మి, పరమానందయ్య శిష్యుల కథ, ఉమ్మడి కుటుంబం, విచిత్ర కుటుంబం లాంటి చిత్రాలలో నటించారు. రాజబాబుకు జంటగా లీలా రాణి, మీనా కుమారి, ప్రసన్న రాణి, గీతాంజలి లాంటి వారు నటించినా, ప్రేక్షకాదరణ పొందిన జోడీ మాత్రం రమాప్రభ అని చెప్పక తప్పదు. ఇద్దరు అమ్మాయిలు, ప్రేమనగర్, ఇల్లు ఇల్లాలు, పల్లెటూరి బావ, సెక్రెటరి, జీవన జ్యోతి, కార్తీక దీపం, అడవి రాముడు, సోగ్గాడు లాంటి చిత్రాలు రాజబాబు – రమాప్రభ జోడీకి మంచి హాస్య జంటగా పేరు తెచ్చాయి. రాజబాబు తాతా మనవడు, పిచ్చోడి పెళ్ళి, తిరుపతి, ఎవరికి వారే యమునా తీరే, మనిషి రోడ్డున పడ్డాడు లాంటి సినిమా లలో హీరోగా నటించారు.

## జీవకోటి మనుగడలో రసాయనశాస్త్ర పాత్ర అమోఘం



తినడానికి తిండి, కట్టడానికి బట్ట, తల దాచుకోవడానికి గూడు అనే మూడు కనీస నిత్య అవసరాలను తీర్చగల ఏకైన సాధనంగా రసాయనశాస్త్రం నిలుస్తున్నది. తిన్న ఆహారం జీర్ణం కావాలన్నా, శరీరంలోని హానికారక పదార్థాలను తొలగించాలన్నా, నివాస స్థలాలను శుభ్రంగా ఉంచాలన్నా, పర్యావరణ పరిరక్షణ జరగాలన్నా, రోగాలు కట్టడి జరగాలన్నా రసాయనశాస్త్రమనే పదునైన ఆయుధమని మానవాళి నమ్మాలి. దిన చర్యను ప్రారంభించే టూత్ పేస్ట్/బ్రష్, గుటకలేస్తూ తాగే టీ/కాఫీలు, ఆరోగ్యాన్ని ప్రసాదించే పోషకాహారం, వంటలు వండడం, సబ్బులు/డిటర్జెంట్లు, ఆహార పదార్థాల్లో వాడుకునే రసాయనాలు, ప్రాణాపాయ సూక్ష్మ పరాన్నజీవులను నశింపజేయడం, టీకాలు/ఔషధాల తయారీ, ధరించే వస్త్రాల ఉత్పత్తి, నిర్మాణ రంగంలో వాడే మెటీరియల్స్ లాంటివి కెమిస్ట్రీ ప్రసాదించిన వరాలుగానే భావించాలి. అన్ని పదార్థాల్లో దాగిన అణువులు, పరమాణువులు, మౌళిక కణాల్లో దాగిన రహస్యాల గుట్టు విప్పుతూ, మానవాళి సంక్షేమం వైపు వాటి అనువర్తనాలను శోధించే మార్గంగా రసాయనశాస్త్రం నేడు ప్రపంచం ముందు నిలుస్తున్నది. ఆరోగ్యాన్ని కాపాడే ఔషధాలు, పంట దిగుబడులను పెంచే ఎరువులతో పాటు క్రిమికీటక నాశనులు, వైవిధ్యభరిత ఆహార పదార్థాలు, వస్త్ర పరిశ్రమ ముడి పదార్థాలు, రవాణా రంగం, టెక్నాలజీ, పరిశుభ్రత, సౌందర్య సాధనాలు లాంటి అనేక రంగాల్లో రసాయన శాస్త్రమే పునాదిగా నిలుస్తున్నది. జాతీయ రసాయనశాస్త్ర వారోత్సవాలు–2025 థీమ్: 1986లో అమెరికన్ కెమికల్ సొసైటీ (ఏసిఎస్) చేసిన ఆలోచనల ఫలితంగా 1987 నుంచి ప్రతి ఏట అక్టోబర్ 20 – 26 వరకు నిర్వహింపబడుతున్న "జాతీయ రసాయనశాస్త్ర వారోత్సవాల్లో (నేషనల్ కెమికల్ వీక్)" భాగంగా ప్రపంచ మానవాళికి రసాయనశాస్త్ర ప్రాధాన్యాన్ని ఏకరువు పెట్టడం, సుస్థిరాభివృద్ధిలో రసాయనశాస్త్ర పాత్రను శ్లాఘించడం, డిజిటల్ యుగంలో రసాయనశాస్త్ర పరిశోధనల ప్రగతిని వివరించడం లాంటి అంశాల్లో అవగాహన కల్పించడం గత మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నది. "జాతీయ రసాయనశాస్త్ర వారోత్సవాలు–2025" థీమ్‌గా "ది హిడెన్ లైఫ్ ఆఫ్ స్పీసీస్ లేదా జీవజాతుల జీవన రహస్యాలు'' అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. డిజిటల్ ప్రపంచంలో రసాయనశాస్త్రంలో ముడిపడి ఉన్న ఫోటోకెమిస్ట్రీ, ఇమ్మేజింగ్ ప్రక్రియల్ని జోడించి అత్యాధునిక రసాయనశాస్త్ర ప్రయోగాలు చేస్తూ మానవాళి శ్రేయస్సుకు వినియోగించడం జరిగుతోంది. వీడియోలు, రసాయనశాస్త్ర వస్తువుగా కవితలు, రచనలు, రసాయన ప్రయోగాలు, నిపుణులతో ప్రసంగాలు, పరిశోధనలను ప్రోత్సహించడం, రసాయనశాస్త్రాన్ని బోధించడం, జీవన లక్ష్యంగా మార్చుకోవడం, పలు రకాల పోటీలు నిర్వహిస్తూ నేటి విద్యార్థిలోక మనసును రసాయనశాస్త్ర అధ్యయనం వైపు ఆకర్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

జాతీయ మోల్ దినోత్సవం–2025:

రసాయనశాస్త్రానికి ఇరువైపుల పదును ఉంటుంది. దానిని మానవాళి సంక్షేమానికి, విష పదార్థాలతో నశింపజేయడానికి కెమిస్ట్రీ ప్రక్రియల్ని వాడవచ్చు. ఈ విషయాలను ఆకలింపు చేసుకొని కెమిస్ట్రీ విజ్ఞానాన్ని మానవాళితో పాటు ప్రాణికోటి, పర్యావరణాలను కాపాడుకుంటూ మరింత సరళ జీవన విధానాలతో ముందడుగు వేద్దాం, రసాయనశాస్త్రానికి కృతజ్ఞతలు తెలియజేద్దాం.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు

♦ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరైన సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే మధ్య దళారులకు అమ్ముకునే దుస్థితి రాదని తాను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ఈనెల 8వ తేదిన వినతిపత్రం అందజేశానని అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా ప్రత్యేకంగా వినతి పత్రం పంపించామని కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసిన మంజూరు కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకరించిన జగిత్యాల చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ డాక్టర్ మేడిపల్లి సత్యం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు రైతులు తమ మొక్కజొన్న పంటను ప్రభుత్వం ప్రారంభించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని బయట మధ్య దళారీల కంటే రాష్ట్ర ప్రభుత్వం 2400 మద్దతు ధరతో మొక్కజొన్నలు కొనుగోలు చేస్తుందన్నారు

## అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

**-కార్తీక పౌర్ణమి స్పెషల్.**




కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని తమిళనాడులో వచ్చే నెల 05 వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కొరకు కోరుట్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు ఇట్టి సూపర్ లగ్జరీ బస్సు తేది 3 11 2025 సోమవారం సాయంత్రం 4 గంటలకు కోరుట్ల నుండి బయలుదేరి కరీంనగర్ హైదరాబాద్ మీదుగా తేది 4 11 2025 మంగళవారం కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకొని అనంతరం తేదీ 5 11 2025 బుధవారం ఉదయం అరుణాచలం చేరుకొని అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేసి దర్శనం అనంతరం అదే రోజు అనగా తేదీ 5 11 2025 బుధవారం రాత్రి బయలుదేరి తేదీ 6 11 2025 గురువారం మహానంది గద్వాల జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకొని సాయంత్రం వరకు కోరుట్ల కి తిరిగి వస్తుంది ఇట్టి గిరి ప్రదక్షిణ టూర్ ప్యాకేజీ ధర పెద్దలకు ఒక్కొక్కరికి 5500 రూపాయలు పిల్లలకి ఒక్కొక్కరికి 4180 ఇట్టి టూర్లో ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి అల్పాహారం అందజేయ పడుతుందని కావున ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలందరూ వినియోగించుకోవాలని డిపో మేనేజర్ మనోహర్ కోరారు

## మద్యం దరఖాస్తులకు భారీ స్పందన



(గద్వాల అక్టోబర్ 19 వుదయం ప్రతినిధి): తెలంగాణలో మద్యం షాపుల దరఖాస్తులకు గడువు శనివారంతో ముగిసింది. జోగుళాంబ గద్వాల 34 మద్యం దుకాణాలకు చివరి రోజు భారీగా టెండర్లు దాఖలయ్యాయి. మద్యం దుకాణాల దరఖాస్తులకు శనివారం చివరి రోజు కావడంతో దరఖాస్తుదారుల నుంచి భారీ స్పందన వచ్చింది. శుక్రవారం వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 34 మద్యం దుకాణాలకు 467 దరఖాస్తులు వచ్చాయి. చివరి రోజు ఏకంగా 256 దరఖాస్తులు అందాయని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

దీంతో మద్యం టెండర్ల ప్రక్రియ ముగిసింది. ఈనెల 23న డ్రా ద్వారా వైన్ షాపులకు లైసెన్స్ లు ఇవ్వనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈసారి మద్యం షాప్ల ఏర్పాటుకు ఆశించిన మేర దరఖాస్తులు రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి రెండు నెలల ముందే మద్యం దుకాణాల టెండర్లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నది. గతంలో ఉన్న టెండర్ లై ఓఓ సెన్స గడువు ముగియక ముందే నోటిఫికేషనన్ను జారీచేసి దరఖాస్తులు స్వీకరించింది. ఎక్కువ దరఖాస్తులు వస్తే భారీగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ, ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు. గతంలో ఉన్న రూ.2 లక్షల టెండర్ ఫీజును ప్రస్తుతం రూ.3 లక్షల ఫీ జుకు(నాన్ రీఫండబుల్)పెంచింది. దీంతో వ్యాపారుల నుంచి స్పందన కరువైంది చెప్పుకోవచ్చు భారీగా తగ్గిన దరఖాస్తులు luo అయితే రాష్ట్ర వ్యాప్తంగా మద్యం టెండర్లకు అనూహ్యంగా స్పందన తగ్గినట్లు తెలుస్తోంది గతంలో (2023-2025) జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా 36 మద్యం దుకాణాలకు గాను 1179 దరఖాస్తు టెండర్లు దాఖలయ్యాయి. ఈసారి 2025-2027 సంవత్సరానికి జిల్లలో మొత్తం 34 మద్యం దుకాణాలకు టెండర్లు ఆహ్వానించగా సుమారు 723 దరఖాస్తులు అందాయి. ఆశించిన స్థాయిలో దరఖాస్తులు అందలేదు. దరఖాస్తుల గడువు చివరి రోజున ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీని కోసం దరఖాస్తులు పెంచేందుకు గాను.. గతంలో లైసెన్సులు పొందిన స్వయంగా సందేశాలు పంపి మరీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరినట్లు తెలుస్తోంది. జోగుళాంబ గద్వాల జిల్లా సరిహద్దు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెరుగైన మద్యం పాలసీతో పాటు అన్ని రకాల మద్యం బ్రాండ్ అందుబాటులో తీసుకరావడంతో గద్వాల జిల్లాలో మద్యం దుకాణాలకు తక్కువ స్థాయిలో అందినట్లు తెలుస్తోంది. దీనికి తోడు టెండర్ లో పాల్గొన్నడానికి రూ.3లక్షలు చలాన్ కూడా ఒక్కింత కారణమని చెప్పొచ్చు.

## రైస్ మిల్లులో విజిలెన్స్ దాడులు.. రూ. 2 కోట్ల ధాన్యం మాయం!



(గద్వాల అక్టోబర్ 19 వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్లులో ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు శనివారం సాయంత్రం నిర్వహించిన దాడులు పెను సంచలనం సృష్టించాయి. ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ సీఎంఆర్ కింద అందించాల్సిన రూ. 2 కోట్ల విలువైన 26,240 బస్తాల ధాన్యం మిల్లులో నిల్వ లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. ధాన్యం మాయంపై విజిలెన్స్ అధికారులు ప్రాథమిక నివేదికను సిద్ధం చేస్తున్నారు అక్రమ దందా పై అధికారుల నిర్లక్ష్యం? అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ధాన్యం ప్రభుత్వ గోడౌన్ల నుంచి బియ్యం మర ఆడించేందుకు రైస్ మిల్లుకు కేటాయించింది. అయితే, మిల్లు నిర్వాహకులు ఈ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించినట్లు లేదా పక్కదారి పట్టించినట్లు అనుమానిస్తున్నారు. స్టాక్ పరిశీలనలో ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం తేడా రావడంతో ఇది కేవలం ఒక మిల్లుకు మాత్రమే పరిమితం కాదని, జిల్లాలో మరిన్ని రైసు మిల్లుల్లో ఇటువంటి అక్రమాలు జరిగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు జిల్లా యంత్రాంగం పై ఆగ్రహం జిల్లాలో కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని అక్రమార్కులు కొల్లగొడుతున్న, సంబంధిత జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర పోతోందంటూ జిల్లా వాసులు, రైతు సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం మాయమైనప్పటికీ, జిల్లా సివిల్ సప్లై అధికారులు, పర్యవేక్షక సంస్థలు ఇతర వ్యవహరించడం పై నిర్లక్ష్యంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని, మాయమైన ధాన్యాన్ని రికవరీ చేయాలని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. కేసు నమోదు తదుపరి చర్యలు మాయమైన ధాన్యం విలువ, పరిమాణం పై విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. ఈ నివేదిక ఆధారంగా శ్రీరామ రైస్ మిల్లు సీజ్ చేసి నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, ధాన్యం అక్రమ తరలింపునకు సహకరించిన జిల్లా అధికారుల పాత్ర పై కూడా విచారణ జరిపే అవకాశం ఉంది.

## గాజుల పండుగకు పిలువ లేదని కోర్టు నోటీసులు



కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) డబ్బుల సమస్యలతో లేదా భూమి వాదంలో ఇంకా ఏదైనా వ్యవహారంలో కోర్టు నుండి నోటీసులు రావడం ఇప్పటివరకు చూసాం తనను గాజులు వేసుకోవడానికి రమ్మనలేదని నోటీసు పంపడం పరువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కోరుట్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన మాల సంఘం మహిళలు స్నేహితులుగా తమకు తాము గాజులు వేసుకునేందుకు ఓ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు తమలో తాము స్నేహితులుగా భావించే వారిని కులంలో ఉన్న వారిని పిలిచారు అయితే మాల సంఘానికి చెందిన న్యాయవాది కొంపల్లి సురేష్ భార్య కొంపల్లి అనిత కోర్టు నుండి నోటీసులు జారీ చేసింది మాల సంఘంలో సభ్యురాలుగా ఉన్నానని గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే నివసిస్తున్నానని మాల సంఘం వాళ్ళు గాజుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తే తనకు సమాచారం అందించలేదని తనను ఎందుకు పిలువలేదు పిలవక పోవడానికి కారణం ఏంటో సంఘ బాధ్యులు చెప్పాలంటూ నోటీసులు పంపింది ఇది చూసిన సంఘ సభ్యులు ఒక్కసారిగా అవ్వక్కయ్యారు స్నేహితులందరం కలిసి గాజుల పండుగ చేసుకున్నామని ఈ కార్యక్రమానికి లలితను పిలిచామని పిలిచినా తాను రాకపోగా పిలవలేదంటూ నోటీసులు పంపడం ఏంటని వారు వారిస్తున్నారు ఏదైనా సమస్య ఉంటే గ్రామంలో పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాల్సిన విషయాన్ని నోటీసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

## ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు


**నారాయణపేట ఎస్పీ డా. వినీత్**



నారాయణపేట టౌన్ అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా ప్రమాదరహితంగా జరుపుకునేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు భద్రతా మార్గదర్శకాలు జారీ చేశారు. అంతకంటే ముందు ఆయన జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అగ్నిప్రమాదాలు, గాయాలు శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి బాధ్యతాయుతంగా జరుపుకోవాల్సిన అవసరాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. బాణాసంచా పేల్చేటప్పుడు లైసెన్స్ పొందిన విక్రేతల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాల్చాలని మండే పదార్థాలకు దూరంగా ఉండి పలు జాగ్రత్తలు వహించాలన్నారు. ఇళ్లలో, టెర్రస్‌లపై లేదా మూసివేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదు అని జంతువులు లేదా మనుషుల వైపు పటాకులు విసరరాదు అని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అత్యవసర సంప్రదింపు నంబర్లు పోలీస్ కంట్రోల్ రూమ్ 100 లేదా 8712670399, ఫైర్ కంట్రోల్ రూమ్ 101, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ 112 అత్యవసర సమయంలో ప్రజలు పై నంబర్లను సంప్రదించాలని ఎస్పీ కోరారు.

## ఈ నెల 22 నుండి రామాలయంలో కార్తీకదీపారాధన

**ఆకాశ దీపోత్సవం, కార్తీక మాస ప్రత్యేక పూజలు**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు ఈ నేల 22నుండి నవంబర్ నెల21వరకు ప్రత్యేకంగా సామూహిక కార్తీక దీపారాధన, సామూహిక కార్తీక ఆకాశదీపోత్సవం, పరమశివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనేల 22 బుధవారం నాడు సాయంత్రం 6:30గంటలకు సామూహికంగా కార్తీక ఆకాశదీపోత్సవం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నాడు ఉదయకాలంలో మరియు ప్రదోషకాలంలో పరమశివునికి ప్రత్యేక పూజలు భక్తులచే నిర్వహించినున్నట్లు తెలిపారు. కార్తీక ఆకాశదీపం అనంతరం ప్రతిరోజు సామూహికంగా విష్ణు సహస్ర నామ పారాయణం పఠనం చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేస్తారని అన్నారు. కార్తీక మాసంలో తులసి కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపారాధనలోభక్తుల గోత్ర నామాల తోపాటు వేద మంత్రో చరణాల మధ్య నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొనాలని కోరారు.

## స్వామి వారికి ఉత్సవ మకర తోరణం బహుకరణ



గద్వాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయానికి కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన టీచర్ గోవింద్ కుటుంబ సభ్యులు ఉత్సవ మకర తోరణం ఆలయ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పెద్దలు వారిని సన్మానించారు ఈ కార్యక్రమం లో భక్తులు నవీన్ కుమార్, రవిబాబు, వెంకటేష్ కుటుంబ సభ్యులు, ద్వారకానందన్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

♦ ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 62 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల నియోజకవర్గంలో విద్య వైద్యానికి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు రాష్ట్రంలో ఎక్కడా లేని పల్లె దవాఖాన లు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ కు ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు జాబితాపూర్ గ్రామంలో అతిపెద్ద గోదాం నిర్మాణం జరుగుతుందిని స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని దశల వారీగా లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ అవుతున్నాయన్నారు అధికార పార్టీ తో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు కలిసి పని చేయటం కొత్త కాదని కొందరు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు వారి స్వలాభం కోసం చేరికలు తప్పుకాదా అని ప్రశ్నించారు అభివృద్ధి కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నానన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో జగిత్యాలకు అత్యదిక నిధులు తీసుకురావడం జరిగిందన్నారు సేవ కోసం రాజకీయాలలోకి వచ్చానని రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అని అభివృద్ధి నిరంత ప్రక్రియ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లు కొలుగురి దామోదర్ రావు నాయకులు సురేందర్ రావు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి ములసపు మహేష్ గంగాధర్ నరేష్ తిరుపతి సతీష్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## వయోధికుల కమిషన్ ఏర్పాటు చేయాలి

♦ టాస్కా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు





జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో వయోధికుల కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు శనివారం టాస్కా 10వ రాష్ట్ర సర్వసభ్య ప్రతినిధుల మండలి సమావేశం హైదరాబాద్ మౌలాలి జవహార్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు ఈ సమావేశంలో పి నర్సింహా రావు మాట్లాడుతూ వయోదికుల హెల్ప్ లైన్ ప్రభుత్వమే నిర్వహించాలన్నారు రాష్ట్ర కార్య నిర్వహక కమిటీ ఎన్నిక ఫలితాలు ప్రకటించి ఎన్నికయిన వారిని సన్మానించారు జగిత్యాల జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శి గా మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పిసి హన్మంత్ రెడ్డి లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి టాస్కా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ ఎండీ యాకూబ్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్ తదితరులు పాల్గొన్నారు

## దీపావళి పండగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

**-జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ బాదావత్ సంతోష్**




నాగర్ కర్నూల్ అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): జిల్లా ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... చీకటి నుంచి వెలుగులోకి... చెడుపైన మంచి... దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు.

## ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

♦ సేవాభావానికి ముందుంటాం

♦ కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి



కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) సేవాభావానికి ముందుంటాం ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు కోరుట్ల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తంలో చక్కెర పరీక్షల ఉచిత శిబిరాన్ని నిర్వహించారు దీపావళి పండుగ పురస్కరించుకుని కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో థైరోకేర్ వారి సహకారంతో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల ఉచిత రక్తంలో చక్కెర పరీక్షల శిబిరం నిర్వహించి132 మంది నుండి రక్త నమూనాలను పరీక్షించారు ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయని వక్తలు పేర్కొన్నారు పండుగలు ఆనందం కోసమే ఆరోగ్యాన్ని కాపాడుకునే సమయమని గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు సేవే లక్ష్యం అన్న సిద్ధాంతంతో లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుండి పని చేస్తుందన్నారు ప్రజారోగ్యంపై దృష్టి పెట్టేలా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమ విజయానికి సంపూర్ణ సహకరించిన థైరోకేర్ ప్రతినిధులు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం, సమన్వయం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ధన్వాడలో పాలాభిషేకం



నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డి, ఉంగరాల వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి దామోదర్ రెడ్డి, ధన్వాడ మండల అధ్యక్షులు కావలి నరహరి, రాజేందర్రెడ్డి నాగేశ్వర్ రెడ్డి, మండల నాయకులు ఉగ్గురాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం 6 కోట్ల పదిలక్షలు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు ఆదివారం చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తాలో పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

# సురక్షిత దీపావళికి 108 సర్వీస్ పిలుపు

• స్టేట్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ ఈఎంఎస్ బి సుధాకర్






నారాయణపేట అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ 108-ఈఎంఎస్ (ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కాంతుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుతూనే, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని 108 సర్వీస్ కోరింది. 108 ఈఎంఎస్ స్టేట్ హెడ్ ఆఫ్ ఆపరేషన్ బి. సుధాకర్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అను భవాల ఆధారంగా దీపావళి సమయంలో అత్య వసర కేసులు 5 శాతం నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 108 సర్వీస్ అంచనా వేసిందన్నారు. రోడ్డు ప్రమాదాలు, టపాసుల వల్ల కాలిన గాయాలు, శ్వాస సంబంధిత జబ్బులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత సగటు కంటే రోజుకు 258 వరకు ప్రమాదాలు పెరిగే అవకాశంఉందని, మద్యం సేవించి వాహనాలు నడపడం వలనే రోజుకు 256 నుండి 300 పైగా ప్రమాదాలు జరుగు తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయని అన్నారు. కాలిన గాయాలు, విషవాస్త్ర సంబంధిత కేసులు 120 నుంచి 150కి పైగా పెరగవచ్చని, పటాకులను సరైన విధంగా నిర్వహించకపోవడం వల్ల అలెర్జీ కేసుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని అన్నారు. టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తు లను, కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని, చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండాలని అన్నారు.

# పోలీస్ అమరవీరుడు ప్రమోద్ కు ప్రగాఢ సంతాపం

♦ ప్రమోద్ కు నివాళులర్పించిన బిజెపి నేతలు

కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) పోలీస్ అమరవీరుడు ప్రమోద్ కు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ నేతలు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణలో శాంతిభద్రతల విషయంలో పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువైన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని తీవ్ర విచారకరం ఇంతకుముందు నేర చరిత్ర కలిగిన హంతకుల పట్ల వృధాసేనత సమాజంలో శాంతి భద్రతలు మరింత విఘాతం కలుగుతుందని ప్రజల భద్రత అయోమయంలో పడుతుందని విధి నిర్వహణలో ఉన్న ఒక యువ కానిస్టేబుల్ ప్రమోదును చంపడమే కాకుండా మరో వ్యక్తిని కూడా చంపేందుకు ప్రయత్నం చేసిన రియాజ్ను ఇప్పటికీ పట్టుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని దీనికంతటికి ఘటన జరిగినా ఇంత సమయం గడిచినా కూడా అంతకుడు రియాజ్ను పట్టుకోకపోవడం ఎన్కౌంటర్ చేయకపోవడం అనేది ఒక బ్యాంకు రాజకీయంగా పరాకాష్టగా భావించాల్సి ఉంటుందని విధి నిర్వహణలో అత్యుత్తమ కర్తవ్యం నిర్వహిస్తున్న ఒక కానిస్టేబుల్ హత్యకు గురైతే స్పందించేందుకు అటు ఉద్యోగ సంఘాలు మానవ హక్కుల సంఘాలు స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు చేతిలో మారణాయుధాలు ధరించి తిరుగుతున్న వ్యక్తిని ఉగ్రవాదిని మించిన క్రూరమైన మనస్తత్వం ఉందనే విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలని హంతకుడు కుల మతం చూసి భయపడకుండా జరిగిన దుర్మార్గాన్ని ముక్తకంఠంతో ఖండించాలని జరిగిన దారుణానికి జవాబు చెప్పాల్సిని బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని విధి నిర్వహణలో ఉన్న ప్రబోధను అత్యంత క్రూరంగా చంపడం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక నరహంతకుడు చేతులు హత్యకు గురైన ప్రమోద్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబ సభ్యులను ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ఉగ్రవాద మనస్తత్వం కలిగిన నరహంతకుడు



రియాజ్ను ఎన్కౌంటర్ చేయడమే ప్రమోదుకు అసలైన నివాళి అని భారతీయ జనతా పార్టీ పక్షాన తెలియజేస్తున్నామని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత కుటుంబానికి రెండు కోట్ల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడిన ప్రమోద్ ఆత్మ శాంతి కలగాలని ప్రమోద్ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ ఉపాధ్యక్షులు ఉప్పు రాతి రాఘవులు ఓల్లోజు నరేష్ మైదం సత్యనారాయణ చిరుమళ్ళ ధనుంజయ్ మాసం ప్రసాద్ సాగిడి మహేష్ మెమారి విజయ్ రాధారపు సత్యనారాయణ కప్ప రమేష్ గడ్డం రాజశేఖర్ చింతకింది గోపాల్ దమ్మ సంతోష్ గిన్నెల అశోక్ ఎంఎస్ అక్బాల్ గోనె రాజారాం రాహుల్ గౌడ్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# జూనియర్ న్యాయవాదుల సదస్సులో ఆకుల భారతి దంపతులకు ఘన సన్మానం



తిరుపతి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి). తిరుపతి స్థానిక యూత్ హాస్టల్ నందు జూనియర్ అడ్వకేట్ సమ్మిట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షణ మరియు బహుజన వాదానికి సంబంధం వంటి పలు అంశాల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా హై కోర్టు న్యాయవాది , హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ క్రైమ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భారతి దంపతులకు ఘనంగా సన్మానం చేశారు, ఈ సమావేశానికి అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు, హై కోర్టు న్యాయవాది గోళ్ళ శశికుమార్, హై కోర్టు న్యాయవాది వెంకటరమణ, న్యాయవాది హ్యూమన్ రైట్స్ అసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఫణేంద్ర , హ్యూమన్ రైట్స్, ఆర్ టీ ఐ నేషనల్ కన్వీనర్ కేశవులు , జై గౌడ్ సంఘ యూత్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఉమేష్ గౌడ్ , ఆకుల నవీన్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త జానకి రామన్ మరియు న్యాయ విద్యార్థులు నాగార్జున ,అవునూరు పుష్ప లత,అవునూరు మీనాకుమారి, పవిత్ర, చందన, పాల్, శరత్ , లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో జూనియర్ అడ్వకేట్స్ సమ్మిట్ నీ పెద్ద ఎత్తులో నిర్వహిస్తామని తెలియజేశారు.

# ప్రతి దీపం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాల కాంతులు నింపాలి

♦ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
♦ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) ఈ దీపావళి పండుగ దీపాల కాంతులు చీకట్లను తొలగించి మీ జీవితంలో కొత్త ఆశల్ని నింపి మీకు అత్యంత సంతోషాలు విజయాలను అందించాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

# బాగా చదివి ఉన్నతమైన రంగాలలో మీ జీవితాలు నిలబడాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేటబీ 19 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా కేంద్రం బాలసదనంలో రేపటి రోజు దీపావళి సందర్భంగా పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి. అన్ని రిజిస్టర్ లు తనికి చేశారు. తల్లిదండ్రులు లేరనే బాధను వారికి రాకుండా చూసుకోవాలి. సీసీ కెమెరాలు రిపేర్ చేయించాలనీ పిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పరిష్కరించాలని పిల్లలను మీ స్వంత పిల్లల మాదిరే బాగోగులు చూడాలని, రోజు మెనూ ప్రకారం ఆయా సమయానికి భోజనం, టిఫిన్, స్నాక్స్ అందించాలని సిబ్బందినీ మరియు సూపరింటెండెంట్ ప్రతిభ నీ ఆదేశించారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించారు. జీవితంలో ఏం సాధించాలి, సదుపాయాలు ఎలా ఉన్నాయని అడగ్గా పోలీస్, కలెక్టర్, టిచర్ అవుతామని, సదుపాయాలు బాగానే ఉన్నాయని ఎలాంటి కొరత లేకుండా అధికారులు చూసుకుంటున్నారని పిల్లలు కలెక్టర్ కి తెలిపారు. మంచి క్రమశిక్షణ మరియు అలవాట్లు అలవర్చుకోవాలని రోజు యోగ లేదా ద్యానం చెయ్యాలి. శరీరం ఒత్తిడికి లోనూ కాకుండా ఉండాలని శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగానూ ఆరోగ్యంగా ఉండాలి. చదువు చెప్పే గురువులను బాలసదనం లో సిబ్బందిని, పెద్దలందరినీ గౌరవించాలని దేవుడు అంటే భక్తి ఉండాలని పూజ చెయ్యాలనీ సూచించారు. రామాయణ, మహాభారత కథలు చదవాలని గాయత్రి శ్లోకాలు జపిస్తే నెగిటివ్ ఎనర్జీ మన వద్దకు రాదని సూచించారు. బాగా చదవాలని మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మానసికంగా శారీరకంగా కావలసిన శక్తిని కూడగట్టుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలి. పిల్లలతో కలిసి ప్రార్థన చేసి మధ్యాహ్న భోజనం చేశారు. అన్నం, కూరగాయలు బాగా తినాలని శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసిక శక్తి పెరుగుతుందని సూచించారు. అనంతరం శిశుగృహ ను సందర్శించి శిశువులను జాగ్రత్తగా చూసుకోవాలని స్వంత పిల్లల కంటే ఎక్కువగా చూడాలని వారికి మీరే అమ్మ నాన్న అందరూ అని సిబ్బందిని ఆదేశించారు. జలుబు కారణంగా ఎత్తుకోవట్లేదని చూడ్డానికి ముద్దుగా చూడ ముచ్చటగా ఉన్నారని తెలిపారు. పండగ రోజు నా క్యాంపు కార్యాలయంలో స్వయంగా నేనే వంట చేసి భోజనం పెడతానని పిల్లలందరినీ క్యాంపు కార్యాలయంకు తీసుకురావాలని డిడబ్ల్యూఓ శారదని ఆదేశించారు.

# గాంధీ స్మారక అవార్డును అందుకున్న షబ్బీర్ పాషాకు ఘన సన్మానం



జన్నారం, అక్టోబర్ 19(వుదయం విలేకరి) జన్నారం మండలంకు చెందిన షబ్బీర్ పాషా ను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. పాన్ ఇండియా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ ఫౌండేషన్ అవార్డును ఆయన హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు రాజకీయ పార్టీ నాయకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ గా తెలంగాణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని, పదవీ విరమణ అనంతరం వివిధ సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నోముల రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ కోప్షన్ మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ రఫీల్లా,మంచిర్యాల జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చా నాయకుడు అజ్మీరా బద్రి నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సాయికిరణ్ ఉన్నారు.

# ఘనంగా టి.ఎం.ఆర్.ఎస్.యు ఆవిర్భావ దినోత్సవం



లక్సెట్టిపేట్, అక్టోబర్ 19(వుదయం విలేకరి): తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రోజున ఉదయం మంచిర్యాల పట్టణంలో ఆ శాఖ జెండాను అధ్యక్షుడు పి.కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేల్స్ రెప్రజెంటేటివ్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్.సాగర్ రెడ్డి హాజరై మాట్లాడుతు... రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ హక్కుల సాధన కోసం తమ యూనియన్ నిర్విరామంగా కృషి చేస్తుందని ఔషదాల పై తగ్గిన జిఎస్టి దేశ వ్యాప్తంగా తాము చేసిన నిర్విరామ పోరాటాల వలనే సాధ్యమైందని తెలిపారు. అలాగే ఎనిమిది గంటల పనితో కూడిన వేతనంను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల సంతోష్, కోశాధికారి బి.వెంకటేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భోజన మౌలిక వసతులు పై ఆరా

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

సిద్దిపేటబీ 19 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని ఆదివారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించరూ. రాత్రివేళలో విద్యార్థులకు అందించే భోజన వసతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రాత్రి వేళల్లో విధులు నిర్వహించే అధ్యాపకులు విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వంట గదికి వెళ్ళి మెనూ ప్రకారం అన్నం, బీరకాయ కూర, సాంబారు పెడుతున్నామని వంట సిబ్బంది తెలపగా ఆహారం నాణ్యత పరిశీలించారు. పిల్లల హాజరు ప్రకారం మెనూ లో కేటాయించిన కొలతల ప్రకారమే వంట చెయ్యాలని, చేసిన వంట పిల్లల అందరికీ కడుపునిండా తినాలని మీకు ఇష్టం వచ్చినట్లుగా వండితే ఉపేక్షించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థులకు మౌలిక వసతులు, ఆహారం మరియు చదువు విషయం ఎక్కడ రాజీపడే ప్రసక్తే లేదని ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధ్యాపకులను మరియు వంట సిబ్బందిని



ఆదేశించారు. స్టోర్ రూమ్ పరిశీలిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని తెలిపారు. 10 తరగతి గదిలో వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు... ఈ వయసులో చదవడం తప్ప ఇంకా వేరే ధ్యాస ఉండకూడదు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది కావున వాటిని అందరూ సద్వినియోగం చేసుకుని ఒక లక్ష్యం పెట్టుకుని సమయం వృధా చేయకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు.

# బిజేపీ పార్టీలో చేరికలు



నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): జిల్లా లోని బిజినపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీలో మాజీ ఎమ్మెల్యే , మాజీ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధులు దిలీప్ చారి , సోలంకి శ్రీనివాస్ పక్షంలో వివిధ పార్టీల నుంచి యువత భారతీయ జనతా పార్టీలో దాదాపు 60 మందికి పైచిలుకు చేరారు ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుగుల నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని భీమా వ్యక్తం చేశారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజినాపల్లి మండల కేంద్రంలో బిజెపి జెండా ఎగిరే వరకు తమ వంతుగా కృషి చేస్తామని అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాబోయే ఎలక్షన్లలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతానని అన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ యువతకు అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు ఉంటాయని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిజెపి జెండా ఎగరేవరకు తన సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి రెండు పార్లమెంటు,14 అసెంబ్లీ స్థానాలు అత్యధిక మెజార్టీతో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ , ఓబిసి కార్యవర్గ సభ్యులు మల్లెకేడి లక్ష్మణ్ , జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి,జిల్లా కార్యదర్శి చంద్రకళ ,బిజినపల్లి మండల అధ్యక్షులు శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి జాజాల అంజి, మండల ఓబీసీ అధ్యక్షుడు దాసర్ల తిరుపతయ్య , మండల యువ నాయకులు సంతోష్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు భూషయ్య , సుధాకర్ రెడ్డి ,నారాయణ చారి గ, దోమ తిరుపతిరెడ్డి , జాకీర్ హుస్సేన్ , బూత్ అధ్యక్షులు ఇండ్ల మహేష్, శేఖర్,మనోహర్,పవన్, కృష్ణ, నరసింహ, వివిధ పదాధికారులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద నివారణకై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు

రామకృష్ణాపూర్ అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): జాతీయ రహదారి మీద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టెందుకు రామకృష్ణాపూర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జాతీయరహదారి మీద ఇష్టారీతీనా తమ వాహనాలను రాంగ్ రూట్ (వ్యతిరేక దిశలో ) నడుపుతూ, సవ్యమైన దిశలో వెళ్తున్నటువంటి వాహనదారులను ప్రమాదాల బారినపడేలా వాహనాలు నడుపుతున్న కొంతమంది ద్విచక్ర వాహనాలను, అలాగే ఒక ఆటోను పట్టుకొని వాళ్ళందరిని పోలీస్ స్టేషన్ తీసుకోని వచ్చి జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్టుగా ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు ఎన్నిసార్లు



అవగాహన కల్పించిన మళ్ళీ మళ్ళీ రాంగ్ రూట్ లో వాహనాలు నడుపుతున్నారని, ఇకమీదట ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడి, రోడ్డు నియమాలు పాటించకుండా రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే అలాంటి వారి మీద కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# అహ్మదీపూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



సిద్దిపేటబీ 19 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం అహ్మదీపూర్ గ్రామంలో

ఆదివారం సాయంత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ ప్రణయ్ రాజ్ ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి సంతకాల్లో తేడాలు ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది గైర్హాజరు అయినను సంతకాలు చేసి జీతాలు తీసుకుంటున్నారని తన దృష్టికి వస్తే సంతకాలు చేసిన వారిపైన సాలరీ బిల్ చేసిన వారిపైన ఇద్దరిపై యాక్షన్ తీసుకోవలసిందిగా డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఆసుపత్రిలో రెగ్యులర్ గా రాకుండా విధులు సక్రమంగా నిర్వహించకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

**-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**-బాణసంచా కాల్చే సమయంలో పలు జాగ్రత్తలు వహించాలని ఎస్పీ సూచన**



ఆసిఫాబాద్, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి ): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్. దీపావళి ఆనందం, వెలుగుల పండుగగా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా భద్రతా జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. చిన్నారులు, యువత తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రమాదకరమైన బాణసంచా వాడకూడదని సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విధులు చేపట్టనున్నారని ఎస్పీ తెలిపారు. దీపావళి సందర్భంగా శాంతి, సౌహార్ద్ర వాతావరణం నెలకొనాలనీ, కుటుంబ సభ్యులతో సురక్షితంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రామకృష్ణాపూర్ /అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): బొక్కలగుట్ట వద్ద గల రాళ్లవాగులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న TG 19T-1197 నెంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్టు రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



# బీజేపీ పార్టీలో చేరికలు..



నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) : జిల్లా లోని బిజినపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీలో మాజీ ఎమ్మెల్యే , మాజీ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధులు దిలీప్ చారి , సోలంకి శ్రీనివాస్ పక్షంలో వివిధ పార్టీల నుంచి యువత భారతీయ జనతా పార్టీలో దాదాపు 60 మందికి పైచిలుకు చేరారుఈ సమావేశానికి సభాధ్యక్షులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుగుల నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజినాపల్లి మండల కేంద్రంలో బిజెపి జెండా ఎగిరే వరకు తమ వంతుగా కృషి చేస్తామని అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాబోయే ఎలక్షన్లలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

అలాగే నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతానని అన్నారుఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యేగువ్వల బాలరాజు మాట్లాడుతూ యువతకు అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు ఉంటాయని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిజెపి జెండా ఎగరేవరకు తన సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి రెండు పార్లమెంటు,14 అసెంబ్లీ స్థానాలు అత్యధిక మెజార్టీతో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ , ఓబిసి కార్యవర్గ సభ్యులు మల్లెకేడి లక్ష్మణ్ , జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి,జిల్లా కార్యదర్శి చంద్రకళ ,బిజినపల్లి మండల అధ్యక్షులు శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి జాజాల అంజి, మండల ఓబీసీ అధ్యక్షుడు దానర్ల తిరుపతయ్య , మండల యువ నాయకులు సంతోష్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు భూషయ్య , సుధాకర్ రెడ్డి ,నారాయణ చారి గ, దోమ తిరుపతిరెడ్డి , జాకీర్ హుస్సేన్ , బూత్ అధ్యక్షులు ఇండ్ల మహేష్, శేఖర్,మనోహర్,పవన్, కృష్ణ, నరసింహా, వివిధ పదాధికారులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



దమ్మపేట ,అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడు చీకట్లను తొలగించి జ్ఞాన ప్రమిదలను వెలిగించే ఈ పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చే సమయంలో అజాగ్రత్తగా వ్యవహరించకూడదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలుగు ప్రజలను కోరారు.

# అనుమతులు లేకుండా క్రాకర్స్ అమ్మితే చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**




సూర్యాపేట ,అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ప్రజలందరికీ ఎస్పీ నర్సింహ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవాలని సంప్రదాయ పండుగలు కలిసి మెలసి నిర్వహించుకోవాలన్నారు. ఉత్సవాల పేరుతో ఇతరులను ఇబ్బందులకు గురిచేసిన మహిళలను పగవరోపరిచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఇష్టం వచ్చినట్లు బాణసంచావిక్రయాలు చేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు. తల్లిదండ్రుల సంరక్షణలో చిన్నారులు బాణసంచా కాల్చి సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఆటల పోటీలో బహుమతి పొందిన చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు







సత్తుపల్లి అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం

స్థానిక ఎస్ డి వి ఆర్ జడ్పీహెచ్ఎస్ బి పాఠశాలలో జరిగిన ఆటల పోటీల్లో తొమ్మిది బహుమతులు సాధించినట్లుగా చైతన్య టెక్నో స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ వై మురళీకృష్ణ తెలిపారు. . పాఠశాలలో గేమ్స్, స్పోర్ట్స్ కు ప్రత్యేక పిరియడ్స్ ను కేటాయించి, అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ ప్రభాకర్ ఎన్ సురేంద్ర ప్రత్యేక తర్ఫీదు ద్వారా ఈ ఘనత సాధించినట్లు మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్. సుజాత ఆర్. రాకేష్ ఎం రవికుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలి.

**పాకాల సరస్సు వద్ద కార్యకర్తల ముఖ్య సమావేశం.**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్.**





ఖానాపురం, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుని వలే పని చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పాకాల సరస్సు వద్ద గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరిరావు అధ్యక్షతన కార్యకర్తల ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలే ప్రసక్తే లేదని కార్యకర్తలకు తెలుపుతూ, వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని తెలుపుతూ, గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలపై కులం కుశంగా వివరిస్తూ వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలకు రాకుండా తరిమికొట్టే విధంగా ప్రజలకు హితబోధ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో పంట పొలాలకు యూరియా దొరకక రైతులు మహిళా రైతులు విద్యార్థులు క్యూ లైన్ లో టోకెన్ల కోసం యూరియా బస్తాల కోసం రాత్రి పగలు ఎండ వాన తేడా లేకుండా నిలబడ్డ పరిస్థితిని కార్యకర్తలకు గుర్తుచేస్తూ ఇట్టి విషయాలన్నిటిని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి కుల

# దేవిశెట్టి అప్పయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.



మధిర,అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి) మధిరమండలం బుచ్చిరెడ్డిపాలెం(నక్కలగరువు) గ్రామ శాఖ అధ్యక్షులు దేవి శెట్టి సురేష్ తాత ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు దేవి శెట్టి అప్పయ్య స్వర్గస్తులవగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, గ్రామ శాఖ అధ్యక్షులు సంపసాల రామకృష్ణ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు, సైదల్లిపురం మాజీ సర్పంచ పులి బండ్ల చిట్టిబాబు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మహా రహదారికి మరమ్మతులు చేయరా.

**మనుతులగడ్డ గ్రామస్తుల ఆరోపణ.**



ఖానాపురం, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రం నుండి మనుబోతులగడ్డ గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారి నడవలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి మా రహదారికి మరమ్మతులు చేయాలి గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.




మధిర, అక్టోబర్ 19,(వుదయం ప్రతినిధి) దీపాల కాంతులతో, సంస్కృతీ సంప్రదాయాలతో చేసుకునే పండుగ దీపావళి. అమావాస్య చీకట్లను పారదోలి పున్నమి వెలుగులను జీవితంలోకి ఆహ్వానించే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య పద్ధతిలో ఓడించి.. ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలే తీసుకువచ్చారు.ప్రజా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నిరుద్యోగులు వారి కుటుంబాల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపేలా కొలువుల జాతర చేస్తోంది. ఇప్పటికే గ్రూప్ వన్, గ్రూప్ 2, టీచర్ల ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల వెలుగులను అందిస్తోంది. ఈ దీపావళి వేడుకల సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలను ప్రతిఒక్కరు తీసుకోవాలి. ఈ దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తూ తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధన్వంతరి వైద్య నారాయణ జయంతి వేడుకల్లో పాల్గొన్నఎమ్మెల్యే జిఎస్ఆర్.




భూపాలపల్లి ,అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): ప్రాచీన వైద్య పద్ధతుల ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జి.ఎస్.ఆర్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ సింగరేణి స్టేడియంలో ధన్వంతరి వైద్య నారాయణ జయంతి ఉత్సవాలు నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కురిమిళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ,నాయి బ్రాహ్మణుల కులానికి మూలపురుషుడు వైద్య నారాయణ అని,ఆయన చూపిన వైద్య మార్గదర్శకాలతో సమాజం ఆరోగ్యపరంగా ముందుకు సాగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను ఎత్తి పట్టండి



హైదరాబాద్ అక్టోబర్ 19 : అమరుల త్యాగాలను ఎత్తి పట్టండి బీజేపీ, ఆర్ఎస్ఎస్ , విప్లవ ప్రతి ఘాతక,సైనిక ఆపరేషన్ కగర్ దాడులను ఖండించాలని సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. కేంద్రం లో బీజేపీ,ఆర్ఎస్ఎస్ ,బ్రాహ్మణీయ,మనువాద,దళారీ పెట్టుబడి దారుల విష వలయంలో,ఆపరేషన్ కగర్ అష్ట ద్రిగ్బందంలో దేశ మూలనివాసుల జీవితాలు చిన్న బిన్నం అవుతున్నాయిభూమి పుత్రులైన అడవి బిడ్డలను అడవి నుండి గెంటి వెయ్యడం అంటే అడివిలో ఉన్న ఖనిజ సంపదను దోసుకోవడం, అందుకు మావోయిస్ట్ లు అడ్డు ఉన్నారని వర్ని డెడ్లైన్ పెట్టే ఆపరేషన్ కగర్ కొనసాగిస్తున్న బీజేపీ,ఆర్ఎస్ఎస్,సామ్రాజ్య వాద దోపిడి సంస్థలు ,అందులో మావోయిస్టుల లొంగుబాటు కీలకమైనప్పటికీ,అది తాత్కాలికమే అవుతుంది,దోపిడి వ్యవస్థ ఉన్నంత వరకు,ప్రజాతిరుగుబట్లు ఉంటూనే ఉంటాయన్నారు., ఈ పోరాటాలు ఏ రూపమైన తీసుకోవచ్చు ,ఇటీవల నేపాల్ యువత తిరుగుబాటు,కేంద్రం లోని బీజేపీ ఆర్ఎన్ఎన్,నిత్యం దళితులు,ముసింలు,క్రిస్టియన్,ఆదివాసీలు,దేశ మూలనివాసీల మీద దాడులు చేస్తూనే ఉన్నాయి,వీటికి తోడు దేశ ,విదేశీ,బహుళజాతి కంపెనీలు దేశ సంపదను దోసుకుంటున్నారు,దీనికి సజీవ సాక్ష్యం కేంద్రంలోని బీజేపీ యే, దేశంలో, దరిద్రం,నిరుద్యోగం,ఆకలిచవులు,వివక్షత మితిమీరి పోయాయి,రాజ్యాంగంలో రాసుకున్న కనీస మౌలిక హక్కులైన కూడా,గూడు,విద్య,వైద్యం,ఉపాధి,కల్పించలేనిఅసమర్థత పాలనలో ప్రజలు మగ్గిపోతున్నారన్నారు.మావోయిస్టు లొంగుబట్లు కోట్లాది పీడిత ప్రజల ఆశలపై నీళ్ళు చల్లడమేనని,మావోయిస్టు లొంగుబాటు వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాం కానీ,తుపాకీ గొట్టం ద్వారానే పీడితుల రాజ్యం నిర్మిస్తామని, పార్టీ,ప్రజల ఆయుధాలను ,ప్రజల సొత్తును ప్రజలకివకుండా,అన్నల దుస్తులు ధరించి, ప్రజల ఆయుధాలను రాజ్యానికి ఇవ్వడం ఏమిటి?,భారత రాజ్యాంగమే పనికి రానిది ఇది కేవలం పెట్టుబడి దార్ల విష పిటిక అన్న వారు ,నేడు అన్నల డ్రెస్ లో ఉండి, రాజ్యంగా పుస్తకాలను పుచ్చుకోవడం ఏమిటి ఈ 40 సంవత్సరాలు, మీతో ఎంతో మంది కామ్రేడ్,తోటి విప్లవ సంస్థలు,ప్రగతిశీల అభ్యుదయ,కవులు,రచయితలకు, అన్యోన్య త్యాగాల బాటలో ప్రయాణిస్తూ నేలకొరిగిన అమర వీరుల కుటు%శీ% బలకు మీరు సమాధానం చెప్పాలి, చరిత్ర నిర్మాతలు ప్రజలే,అంతిమవిజయం ప్రజలే కావున మీరు ఎవరి పక్షము తెలుపాలని సీపీఐ ( ఎమ్ ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ కోరడమైనది

# సమాజ సేవలో ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ.....

**విద్యా , వైద్యం,క్రీడా ,సాంస్కృతిక రంగాల్లో సొసైటీ భాగస్వామ్యం...**

**సభ్యుల గౌరవం పెంచే విధంగా సొసైటీ కార్యవర్గం కృషి....అధ్యక్షుడు డా. రామారావు**

**ఎల్డర్స్ రిక్రియేషన్స్ సొసైటీ వార్షిక జనరల్ బాడీ సమావేశం...**




హైదరాబాద్,అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): సమాజ సేవలో కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ భాగస్వామ్యం అవుతుందని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, వైద్యం, క్రీడా సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధికి సొసైటీ సహకారం అందిస్తుంది అన్నారు. విజ్ఞానం,

వినోదం, ఆనందం, ఆరోగ్యం అంశాలే సొసైటీ కి ప్రధాన సూచికలు అన్నారు. సమాజంలో సభ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ కృషి చేస్తుందన్నారు వార్షిక జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదికను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, జాయింట్ సెక్రెటరీ ఎండి జాకీర్,

ఇమ్మడి రమేష్, ఈసీ మెంబర్లు పెదనాటి వెంకటేశ్వరరావు, తుమాటి సురేష్ రెడ్డి, మాదాల శ్రీధర్, కనగాల బ్రహ్మయ్య, రిటైర్డ్ డిటి రమణ రావు, పారా సీతయ్య, డాక్టర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్, నట్టు నాగేశ్వరరావు, గంధం బంగారు తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మొరం దందా చేస్తున్న అధికార పార్టీ నాయకులు.

**సహకరిస్తున్న అధికారులు.**

**జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.**



భూపాలపల్లి ,అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబ్ పేట గుట్టల్లో అక్రమ మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలు గా విలసిల్లుతుందని, ఈ దందా అధికార పార్టీ నాయకులు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికార పార్టీకి చెందిన కొంతమంది అక్రమంగా మొరం తవ్వుతున్న నవాబ్ పేట గుట్టలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలపై కొంతమంది అధికార పార్టీ నాయకుల కన్ను పడిందని,వారి అక్రమ సంపాదన కోసం మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని,ఇట్టి విషయమై సంబంధిత అధికారులు స్పందిస్తే అధికార పార్టీ నాయకులమని, ఎమ్మెల్యే అనుచరులమని అధికారులను బెదిరిస్తున్నారని నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులు ఇష్టారీతినా వ్యవహరిస్తున్నారని, అందువల్ల సంబంధిత అధికారులు చూసి చూడనట్లువ్యవహరిస్తున్నారని ,ఈ దందా ఇలాగే కొనసాగితే పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత తతంగం జరుగుతున్న సంబందిత మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని,ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ మొరం తరలిస్తున్న వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ టీఎస్ మండలం అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# దీపావళిని పర్యావరణ హితంగా చేసుకోండి: పవన్ కల్యాణ్

అమరావతి: రాష్ట్ర ప్రజలందరికీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని అన్నారు. నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలు ఓడించారని వ్యాఖ్యానించారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి అశాంతి రేకెత్తిస్తున్నారని మండిపడ్డారు.

## పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గం మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





మధిర,అక్టోబర్ 19,(వుదయం ప్రతినిధి) పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయి రీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొని వ్వాలని ఆరోజు భావించానన్నారు.అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గం లో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు, దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని,వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి ప్రతి 10 గ్రామాలను యూనిట్గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు.ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పంతులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను అమూల్,విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి.......



ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని కోదాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘ భవనం నందు ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం కోదాడ అధ్యక్షులు ఆలేటి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొని మాట్లాడుతూ సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించే ఆయుర్వేద వైద్యానికి ఆద్యుడు భగవాన్ ధన్వంతరి అని ఆయన సమాజానికి అందించిన ఔషధ సేవలను స్మరించారు. ఆయన ఆశయలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఆలేటి గోపి,నాయి బ్రాహ్మణ ప్రముఖులు సురభి నరసయ్య, ఆలేటి పెద్ద సత్యనారాయణ, పాలూరు సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ, గుడిమల్ల శ్రీహరి, ఆలేటి వెంకటేశ్వర్లు, వినకొల్లు శ్రీనివాస్,పిన్నెల్లి మురళి, మునగపాటి శ్రీను, తూముల రాంబాబు, తాడేపల్లి శ్రీనివాస్, ఆలేటి సహదేవ్, మార్కాపురం శంకర్, ఆలేటి సాయి కృష్ణ, తాడేపల్లి రాము, తాడేపల్లి అజయ్, సతీష్. అంజి, తూముల శివప్రసాద్,గురుస్వామి సంఘ సభ్యులు పాల్గొన్నారు....

## సమాజ సేవలో ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ.....

- ♦ విద్యా , వైద్యం,క్రీడా ,సాంస్కృతిక రంగాల్లో సొసైటీ భాగస్వామ్యం...
- ♦ సభ్యుల గౌరవం పెంచే విధంగా సొసైటీ కార్యవర్గం కృషి....అధ్యక్షుడు డా. రామారావు
- ♦ ఎల్డర్స్ రిక్రియేషన్స్ సొసైటీ వార్షిక జనరల్ బాడీ సమావేశం...

సమాజ సేవలో కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ భాగస్వామ్యం అవుతుందని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, వైద్యం, క్రీడా సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధికి సొసైటీ సహకారం అందిస్తుంది అన్నారు. విజ్ఞానం, వినోదం, ఆనందం, ఆరోగ్యం అంశాలే సొసైటీ కి ప్రధాన సూచికలు అన్నారు. సమాజంలో సభ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ కృషి చేస్తుందన్నారు వార్షిక జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదికను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, జాయింట్ సెక్రెటరీ ఎండి జాకీర్, ఇమ్మడి రమేష్, ఈసీ మెంబర్లు పెదనాటి వెంకటేశ్వరరావు, తుమాటి సురేష్ రెడ్డి, మాదాల శ్రీధర్, కనగాల బ్రహ్మయ్య, రిటైర్డ్ డిటి రమణ రావు, పారా సీతయ్య, డాక్టర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్, సట్టు నాగేశ్వరరావు, గంధం బంగారు తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనంతగిరి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక...

- ♦ అధ్యక్షుడిగా గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా
- ♦ ఇరుగు వెంకటేశ్వర్లు...
- ♦ అనంతగిరి మండల చరిత్రలో అధ్యక్షునిగా వరుసగా మూడోసారి ఎన్నిక





జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం జర్నలిస్టుల సంఘం యూనియన్ నాయకులు,జిల్లా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాలతో,టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్ సూచనలతో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా రామకృష్ణ,వెంకటేశ్వర్లకు మద్దతు తెలిపారు.వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణకు,రెండవసారి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంకటేశ్వర్లకు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారిరువురూ మాట్లాడుతూ...సమాజ సేవలో నాలుగో స్తంభంగా పిలువబడే జర్నలిస్టుల సేవలను గుర్తించాలని నిత్యం వార్తా సేకరణతో ప్రజలకు అవగాహన కల్పించి వారిని మేల్కొల్పే విధంగా జర్నలిస్టులు వ్యవహరిస్తున్న తీరు అమోఘం అని అన్నారు.అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడాలని కోరారు.నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ తమ సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూరా సత్యనారాయణ,మట్టపల్లి ఉపేందర్,గద్దె రాంబాబు,బెల్లంకొండ సతీష్, బానోత్ రవి,శ్రీరామ్ రవి,కొలిచలం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి



ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దమ్మపేట అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు.

## తల్లిదండ్రుల సంరక్షణలో చిన్నారులు బాణసంచా కాల్చాలి....... మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



దీపాల కాంతుల వలె ప్రతి ఇంట వెలుగుని నిండాలని చీకటి పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అన్నారు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చీకట్లో తొలిగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరాయాలని ఆకాంక్షించారు.

## శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్తరా నక్షత్ర పడిపూజ.

నర్సంపేట అక్టోబర్ 19 వుదయం ప్రతినిధి.నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి అయ్యప్పస్వామి వారి జన్మ నక్షత్రం అగు



కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు. నర్సంపేట అయ్యప్ప స్వామి ఆలయంలో ఆనవాయితీగా వస్తున్నది. అందులో స్వామివారికి ఆలయ ట్రస్ట్ చైర్మన్ సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దాతల సమక్షంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో అభిషేకాలు పూజా స్వామి వారికి ఉదయం 10:00 మహోత్సవ కార్యక్రమంను ప్రారంభించి అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం కోసం అయ్యప్పలు, పట్టణ మండల గ్రామాల ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రత్యేక సురేష్ మాట్లాడుతూ క్షీరసాగర మథన పాలసముద్రం నుంచి ఉద్భవించిన శ్రీ ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు కాబట్టి ఆ రోజును మనం ధన్వంతరి మానవాళి ఆయురారోగ్యాలతో ఉండాలని కావున మన అయ్యప్ప స్వామి దేవాలయ ఉత్తరా నక్షత్రం సందర్భంగా పడిపూజ ప్రతి మాసం ఉత్తరా నక్షత్రం సందర్భంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం భాగంగా 19 అక్టోబర్ ఆదివారం రోజు సింగిడికొండ మాధవ శంకర్, అధ్యక్షులు దొడ్డ రవీందర్, కార్యవర్గం ఆధ్వర్యంలో దేవిష్ మిశ్రా వారి అనుచర గణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు. గం..లకు అష్టాభిషేకము దివ్య పడిపూజ అర్చన అభిషేకాది సేవా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు, మాల ధారణ నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పూజలు నిర్వహించినారు. అధ్యక్షులు సైఫా సమయంలో అమృత భాండ కలశంతో మహావిష్ణువు అవతారమే ధన్వంతరి. ఆయన క్షీరసాగరం నుంచి ఉద్భవించాడు. జయంతిగా జరుపుకుంటాం. సమస్త వైద్యాన్ని పరిచయం చేసిన రోజుగా ప్రసిద్ధి. ట్రస్ట్ వారి సహకారంతో సమస్త ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉత్తరానక్షత్ర పడిపూజతో పాటు ధన్వంతరి జయంతి ని పురస్కరించుకుని శ్రీ ధన్వంతర మూర్తి కి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, వైద్యులను శాలువాలతో ఆలయ ట్రస్ట్ బృందం సన్మానించినారు. ఈ కార్యక్రమానికి పడిపూజ దాతలుగా కట్కూరి స్వప్న రాంరెడ్డి, మహేశ్వరం వాస్తవ్యులు, రాజుపేట అయ్యప్పస్వామి బృందం ఉన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. మంత్రి ఉత్తమ్ దంపతులు.



కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం రెండు నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు ఈ ఆదర్శ దంపతులు. గత ప్రభుత్వం పదేండ్ల పాలనలో ఎన్నడూ నిరుద్యోగ యువత గురించి ఆలోచించిన దాఖలాలు లేవు. కానీ రెండు నియోజకవర్గాల ప్రజలే తన కుటుంబ సభ్యులని భావించిన ఉత్తమ్ దంపతులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో ఈనెల 25న మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని మంత్రి ఉత్తమ్ దంపతులు ఆకాంక్షించారు.

## ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలి.

### పాకాల సరస్సు వద్ద కార్యకర్తల ముఖ్య సమావేశం. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్.





ఖానాపురం, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుని వలే పని చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పాకాల సరస్సు వద్ద గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరిరావు అధ్యక్షతన కార్యకర్తల ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలే ప్రసక్తే లేదని కార్యకర్తలకు తెలుపుతూ, వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని తెలుపుతూ, గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలపై కులం కుశంగా వివరిస్తూ వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలకు రాకుండా తరిమికొట్టే విధంగా ప్రజలకు హితబోధ చేయాలని.

## పదవ తరగతి విద్యార్థులలో ప్రతిభను వెలితీసేందుకు స్కాలర్ షిప్ టెస్ట్.



కోదాడ: పదవ తరగతి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ ను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందించేందుకు స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించినట్లు క్రినిధి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి తెలిపారు. కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ లో గల ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ ఆవరణలో క్రినిధి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టులో సుమారు 950 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ చౌదరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించి వారిని జాతీయ స్థాయి ర్యాంకర్లుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్కాలర్ షిప్ టెస్ట్ కు విద్యార్థుల నుండి అపూర్వ స్పందన వచ్చిందని అన్నారు. స్కాలర్ షిప్ టెస్ట్ లో పాల్గొన్న వారిలో విద్యార్థి, విద్యార్థులలో మొదటి ఐదుగురికి మొత్తం పది మందికి బహుమతులు అందించారు. ఈ టెస్ట్ లో బాలికల విభాగంలో షేక్ మానా ఫస్ట్ ప్రైజ్, షేక్ సమీరా సెకండ్ ప్రైజ్ లు సాధించగా బాలుర విభాగంలో వీ. శశాంక్ ఫస్ట్ ప్రైజ్, బి. పరశురామ్ సెకండ్ ప్రైజ్ సాధించారు.

# 26న హమాలి యూనియన్ జిల్లా మహాసభలు

♦ వేయి స్తంభాల గుడి నుండి అలంకార్ జంక్షన్ వరకు ర్యాలీ



హనుమకొండ, అక్టోబర్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) :ఈ నెల 26న హనుమకొండ జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా రెండవ మహాసభలు అలంకార్ జంక్షన్ భవన్ లో జరుగుతున్నాయని ఈ సందర్భంగా వేయి స్తంభాల గుడి నుండి అలంకార్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. పరకాలలో హమాలి కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.... హమాలి కార్మికులు ఎగుమతి దిగుమతి చేస్తున్న సందర్భంగా ప్రభుత్వానికి సెస్ ల రూపంలో కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వస్తున్న హమాలి కార్మికుల సంక్షేమాని ఒక్క రూపాయి ఖర్చు పెట్టడం లేదని అని అన్నారు.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు ఎస్ఐ, పిఎఫ్ పని భద్రత ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు అరులైన వారికి ఇందిరమ్మ ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభలో చర్చించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు తిక్క కమల్ బొచ్చు ఆదాం, నాయకులు గుర్రం బిక్షపతి మేకల రాజు మేకల రమేష్ పెండ్యాల రమేష్ తిరుపతి కొయ్యల సందీప్ ఓడల పోషణ రాజు తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ఎస్ ఆధ్వర్యంలోనే

♦ శ్రీ కుంకుమేశ్వర దేవస్థానం అభివృద్ధి..
♦ ఆలయానికి సంబంధించిన భూమి విషయాన్ని రాజకీయం చేయడం సమంజసం కాదు.
♦ శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన%శీ% మాజీ చైర్మన్ గా ఏం చేశాడో పరకాల ప్రజలకే తెలుసు..
♦ ప్రస్తుత చైర్మన్ గా ఆలయ అభివృద్ధి లొ తమరి పాత్ర ఏంటో తెలపాలి.
♦ బొచ్చు వాసు, ఏక్ సుభాష్.



పరకాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానముకు గందె వెంకటేశ్వర్లు చేసిందేమీ లేదు శూన్యమనే మాటను వెనక్కి తీసుకోవాలని దేవాలయ అభివృద్ధిలో ప్రత్యేక పాత్రను పోషించిన వ్యక్తిపై పనికిమాలిన మాటలు మాట్లాడడం సమంజసం కాదని బిఆర్ఎస్ పార్టీ తరపున చల్లా ధర్మారెడ్డి గారి ఆదేశానుసారంలో
శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానానికి నాలుగు పర్యాయాలు చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించి దేవాలయ చైర్మన్ అనే పదానికి వన్నెతెచ్చే విధంగా ఆలయ అభివృద్ధిలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆలయ భూమికి సంబంధించి పత్రికా ప్రకటనలో వచ్చిన విషయాన్ని గ్రహించకుండా పూర్తి వివరాలను తెలుసుకోకుండా ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఆలయ అభివృద్ధి ప్రదాతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తన విజ్ఞతకే వదిలేస్తూ, గతంలో బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హయాములో తమరు కూడా ఆలయ చైర్మన్ గా చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని. రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారే వ్యక్తి వెంకన్న కాదని అంటూ నోరు జాగ్రత్త అని ఆయనని హెచ్చరించారు.గుడికి మీరు ఎంత స్పాన్సర్ చేశారు వెంకటేశ్వర్లు కుటుంబం ఎంత స్పాన్సర్ చేశారో గుడి రికార్డులల్లో ఉంది. మీరు ఛైర్మెన్ గా ఉన్నప్పుడు ఆదాయం ఎంత ఉంది మాజీ ఛైర్మెన్ వెంకటేశ్వర్లు చెర్మన్ గా ఉన్నప్పుడు ఆదాయం ఎంత ఉంది రికార్డ్స్ చెప్పుతవి.నిజం భక్తులకు ,పట్టణ ప్రజలకు తెలుసు. ఇకపై ఇలాంటి చిల్లర మల్లర వ్యాఖ్యలు చేసి మీ మీద ఉన్న గౌరవాన్ని పోగొట్టుకోవద్దని వారు హెచ్చరించారు...

# దివ్యాంగ చిన్నారులకు స్వీట్స్ తినిపించిన ఎంపి కడియం కావ్య



హనుమకొండ, అక్టోబర్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ బాలసముద్రం లోని మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు ఆదివారం దీపావళి పండుగను పురస్కరించుకుని హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయానికి వచ్చి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ను కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన దీపాలను అందజేసి ఎంపీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య వారి ఆరోగ్యం, అభ్యాసం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ, దీపావళి అనేది చీకటిని తొలగించి వెలుగును పంచే పండుగ మాత్రమే కాదు, మన హృదయాల్లో ప్రేమ, ఆనందం వెలిగించే ఉత్సవం అన్నారు. ప్రతి ఇంటిలో వెలుగు దీపమెలా ప్రకాశిస్తుందో, ప్రతి మనసులోనూ సానుభూతి, స్నేహం వెలగాలని ఈ పండుగ మనకు బోధిస్తుందన్నారు. ఈ రోజు మానసిక దివ్యాంగ చిన్నారులు అందజేసిన దీపాలు తన మనసులో ప్రత్యేక వెలుగుని నింపాయన్నారు. వారి చిరునవ్వులు నిజమైన దీపావళి వెలుగుల్లా అనిపిస్తున్నాయి అని అన్నారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులు సమాజంలో సగౌరవంగా జీవించే వాతావరణం ఏర్పడేందుకు అందరూ తోడ్పడాలని ఎంపీ గారు పిలుపునిచ్చారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు స్వీట్స్ తినిపించి దివాళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం ఫౌండర్ రామలీల, ఈసీ మెంబర్ కళ్యాణ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం...

♦ కనిపించని చర్యలు...??
♦ సంతలో చిత్రం....విచిత్రం....
♦ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం, ఆశ్చర్యానికి గురిచేస్తుంది



అక్టోబర్ 19/10/2025 వుదయం తినపాక నియోజకవర్గం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి సంత ప్రభుత్వ నిబంధనల ప్రకారం. గురువారం శుక్రవారం మాత్రమే సంత నిర్వహించాలి కానీ అందుకు భిన్నంగా వారం రోజులు సంత కొనసాగడం ఇక్కడ చిత్రం.విచిత్రం గతంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు వెంటనే ఉండేవి ప్రస్తుతం కనిపించని చర్యలు సంబంధిత. గ్రామపంచాయతీ కార్యదర్శికీ సమాచార అందజేస్తే జర్నలిస్టులు మీరే కాబట్టి. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయండి అంటూ సమాధానం చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం, ఆశ్చర్యానికి గురిచేస్తుందిఅధికారులు జీతాలు తీసుకునేది సర్వీస్ చేయడానికి, కానీ ఎక్కడ అందుకు భిన్నంగా జరుగుతూ ఉంది తమకేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరించడం దురదృష్టకరంఆ సొంత నిర్వాహకులు నియమాలను ఉల్లంఘిస్తుంటే ఎందుకు మిన్నకుంటున్నారు లోపాయికర ఒప్పందాలు ఏమైనా జరిగాయా అనే విమర్శలు వినిపిస్తున్నాయి ఆ మాత్రం దానికి పాట నిర్వహించేటప్పుడు నిబంధనలు పదేపదే చెప్పడం.ప్రజల సమక్షంలో సంత వేలం పాట పెట్టడం ఎందుకు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి..? డైరెక్ట్ గా సంత పాటను వారికి అనుకూలించిన వారికి ఇచ్చేస్తే సరిపోతుంది కదా అనే మాట కూడా వినిపిస్తుంది నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉండవా. సామాన్యులకి ఒక న్యాయం బడాబాబులు కాంట్రాక్టర్లకు ఒక న్యాయమా మొరంపల్లి బంజర లో సామాన్యులు తప్పు చేస్తే చర్యలు తీసుకోకుండా ఊరుకుంటారా...? మరి ఈ బడా కాంట్రాక్టర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. బడా బాబులు ఒత్తిళ్లు కి లోన్ అవుతున్నారా పార్టీల నేతల ప్రభావం అధికారులపై జరుగుతుందా...? సంత పాట నిర్వాకుడు నిబంధనలుఉల్లంఘిస్తుంటే. చర్యలు ఎందుకు తీసుకోరు

# విద్యపై రాజీ లేదు.. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

♦ అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య
♦ బోనకల్ మండలం లక్ష్మీపురంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం



ఖమ్మం, వుదయం ప్రతినిధి అక్టోబర్– 19విద్య విషయంలో ఎటువంటి రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో డిప్యూటీ సీఎం చర్చించారు. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని డిప్యూటీ సీఎం పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని అన్నారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, ఎంపిడివో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి.

వరంగల్ సమావేశానికి శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో బయలుదేరిన ఓసీలు.



నర్సంపేట అక్టోబర్ 19 వుదయం ప్రతినిధి.ఓసి జేఏసీ అగ్రకుల పేదల సదస్సు జయప్రదం చేయాలని నర్సంపేట పట్టణం ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ అధ్యక్షులు సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో నర్సంపేట నుండి వరంగల్ సమావేశానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సభ్యులు బయలుదేరినారు. మాదవ శంకర్ గుప్తా మాట్లాడుతూ ఓసి జేఏసీ రెడ్డి, వెలుమా, కమ్మ, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడీ ల సమావేశం వరంగల్ లో ఏర్పాటు చేయడమైందని అందరూ రావాలని తెలిపారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించాలని మేము ఏ రాజకీయ పార్టీలకు ఏ కులాలకు వ్యతిరేకం కాదని అన్ని కులాలకు ఏ రకంగా నైతే రిజర్వేషన్లు ఇస్తున్నారో ఓసీలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని మరియు జనరల్ స్థానాలలో అందరికీ అవకాశం కల్పించాలని ఈ డబ్ల్యూ ఎస్ పై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టి జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఓసీలకు కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన 30% రిజర్వేషన్ కల్పించాలని, జాతీయస్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర స్థాయిలో అమలుపరచాలని. ఈ డబ్ల్యూ ఎస్ పై జరుగుతున్న దుష్ట ప్రచారాన్ని ఆపు చేయాలని, కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలకు ఈ డబ్ల్యు ఎస్ ఆధారంగా పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ 19 అక్టోబర్ 2025 రోజు ఉదయం 10:30 గంటలకు వరంగల్ లో బిర్లా ఓపెన్ మైండ్ ఏసీ హాల్లో జరిగే ఓసి జేఏసి సదస్సుకు నర్సంపేట డివిజన్ నుండి ఓసీలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ వ్యవస్థలో ఓసీలలో కూడా చాలామంది వెనుకబడి ఉన్నారని తినడానికి తిండి లేని వారు కూడా చాలామంది ఉన్నారని రాజ్యాంగం మన అందరికి సమాన హక్కు కల్పించిందన్నారు. కానీ రిజర్వేషన్ లేకపోవడం వల్ల అన్యాయానికి గురవుతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కుని ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థలు స్పందించి భారతదేశంలో ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, వంగేటి గోవర్ధన్ గుప్తా, చకిలం కృష్ణమూర్తి గుప్తా, మల్యాల వినయ్ కుమార్ గుప్తా, గర్నెపల్లి శ్రీనివాస్ గుప్తా, తోట బాల భాస్కర్ గుప్తా, మదనపల్లి ఉపేందర్, బొమ్మనపల్లి సుమన్, వేములపల్లి రాజు, మల్యాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



పరకాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి): మండలం నాగారం గ్రామానికి చెందిన కూరాకుల సారమ్మ, బండారి ఎల్లయ్య గార్లు ఇటీవల మరణించగా ఆదివారం రోజు వారి దశదినకర్మ కార్యక్రమాలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచబోయిన బాబు యాదవ్ ,సీనియర్ నాయకులు బాలాజీ మురళి క్రిష్ణ ,భూత్ అధ్యక్షులు వంగ బిక్షపతి, మహేందర్ రెడ్డి , గొట్టె మొగిలి నాయకులు గాజర్ల రాజేందర్ కోరుకొప్పుల సదానంద, ఎల్లాస్వామి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండిపడ్డ రేగ..?

■ అన్ని రహదారులను తక్షణమే బాగు చేయాలని సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్...??
■ అక్టోబర్ 27న జిల్లాలోని అన్ని మండలాల్లో రహదారులపై రాస్తారోకోకు టిఆర్ఎస్ పార్టీ పిలుపు



అక్టోబర్/19/10/2025 వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒక ఉపముఖ్యమంత్రితో పాటు మొత్తంగా ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాకు ఒరిగింది మాత్రం శూన్యం. జిల్లాలోని రహదారులు మరణాలకు మార్గాలుగా మారినాయి. రహదారులపై ఎక్కడ చూసినా పెద్దపెద్ద గుంటలు ఏర్పడి సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న గాని స్థానికంగా ఉన్న మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గానీ నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరించడం వారి చేతగానితనానికి నిదర్శనం. జిల్లాలోని అన్ని రహదారులను తక్షణమే బాగు చేయాలని సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. దానిలో భాగంగా అక్టోబర్ 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు కార్యకర్తలు అందరూ...

# మధిరలో మాలదారులకు అన్న ప్రసాద వితరణ ప్రారంభం.



మధిర,అక్టోబర్ 19(వుదయం ప్రతినిధి)మధిర పట్టణంలోని శ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవాసమితి అర్.వి. స్వామి సిండికేట్ వారి ఆధ్వర్యంలో మాలదారులకు41 రోజులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. దాతల సహాయ, సహకారాలతో అయ్యప్ప,భవాని,శివ, తిరుపతమ్మ,గోవింద మాలదారులకు మధిర షిరిడి సాయిబాబా ఆలయం నందుగల శ్రీ సాయి పసుర ఫంక్షన్ హాల్ లో ఆదివారం నుండి నుండి 41 రోజుల పాటు అన్నప్రసాద వితరణ చేయనున్నారు. తొలి రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి దాత కర్నాటి వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గత 7 సంవత్సరాలుగా శ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవా సమితి ఆర్ వి స్వామి సిండికేట్ ఆధ్వర్యంలో మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మాలదారులు అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని సిండికేట్ గురు స్వామి రాచకొండ వెంకటేశ్వరరావు కోరారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ..

పరకాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి(: పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, అడ్వకేట్ ఒంటేరు రాజమౌళి, ఏకు బొబ్బిలి, రేండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు



ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

**రైతులకు బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వవంటే..**

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, గ్రామీణ అభివృద్ధిని పెంచడానికి వ్యవసాయ రుణాలు చాలా ముఖ్యం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను వ్యవసాయ రుణాలు పెంచాలని తరచుగా ఆదేశిస్తున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సకాలంలో రుణం అందడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి కీలకం. అయితే ఈ దిశగా కేంద్రం చేస్తున్న కృషికి అనుగుణంగా బ్యాంకులు వీటి పంపిణీని ఆశించినంతగా పెంచడం లేదు. అందుకు కొన్ని సవాళ్లను ఎదురవుతున్నాయనే వాదనలున్నాయి.

**నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ భయం**

వ్యవసాయ రంగంలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల రుణమాఫీ పథకాల ప్రకటన కారణంగా రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని ఫలితంగా బ్యాంకులకు మొండి బకాయిలు పెరిగే అవకాశం ఉంది. పెద్ద పరిశ్రమల మొండి బకాయిలతో పోలిస్తే రైతుల మొండి బకాయిలు తక్కువగా ఉన్నప్పటికీ బ్యాంకులకు ఇది ఆందోళనగా మిగిలిపోతుంది.

**రుణాల దుర్వినియోగం**

కొందరు రుణగ్రహీతలు వ్యవసాయం పేరుతో బంగారం తాకట్టు రుణాలు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో) బ్యాంకు అధికారులు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. దీనివల్ల రుణం పొందిన ప్రయోజనం నెరవేరకపోవడం, రాయితీ వడ్డీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ కఠిన మార్గదర్శకాలు తీసుకువచ్చింది.

**పూచీకత్తు సమస్యలు**

చిన్న, సన్నకారు రైతులకు, కౌలు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతుల విషయంలో సరైన ధ్రువీకరణ వ్యవస్థ లేకపోవడంతో వారికి రుణాలు అందడం లేదు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన సవాళ్లు

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల పంపిణీ తర్వాత అవి నిజంగా వ్యవసాయ అవసరాలకు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేయాలి. అందుకు బ్యాంకులకు తగినంత మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక సమస్యగా ఉంది.

**రుణమాఫీ జాప్యం**

గత ప్రభుత్వాల హయాంలో రుణమాఫీ పథకాలు ప్రకటించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుంది. దానివల్ల రైతులు పాత రుణాలను రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారు. దీని ఫలితంగా బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

"గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.


## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



**లక్నో:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రినంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మా త్యాగాలను అర్థం చేసుకోలేదు

## అఫ్గాన్‌తో ఘర్షణల వేళ వాపోయిన పాక్ మంత్రి



అఫ్గానిస్థాన్-పాకిస్థాన్ మధ్య ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ రెండు దేశాల మధ్య శుక్రవారం సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అఫ్గాన్‌కు వార్నింగ్ ఇచ్చారు అలాగే తమ త్యాగాలను తాలిబన్ ప్రభుత్వం అర్థం చేసుకోలేదన్నారు. ఈ సందర్భంగా మరోసారి భారత్‌పైనా ఆరోపణలు చేశారు. "ఇకనుంచి నిరసన తెలియజేయడాలు, శాంతి కోసం పిలుపునివ్వడాలు ఉండవు. కాబుల్‌లో మా ప్రతినిధుల బృందం పర్యటించదు. ఉగ్రవాదానికి మూలం ఎక్కడ ఉన్నా.. భారీ మూల్యం చెల్లించక తప్పదు భారత్‌కు కాబుల్ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోంది. రెండూ కలిసి పాక్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయి. తెహ్రీకీ తాలిబన్ పాకిస్థాన్ కూడా ఈ కుట్రలో భాగమవుతుంది. ఇప్పుడు అఫ్గాన్‌ను పాలిస్తున్నవారు (తాలిబన్లు) ఒకప్పుడు మాపై ఆధారపడ్డారు. మా దేశంలో తలదాచుకున్నారు. అఫ్గాన్‌తో గతంలో మాదిరిగా సంబంధాలు కొనసాగించలేం" అని సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యలు చేశారు. "మా దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ ప్రజలు వారి స్వదేశానికి వెళ్లిపోవాలి. వారికి ఇప్పుడు వారి సొంత ప్రభుత్వం ఉంది. మా వనరులు మా ప్రజల కోసం మాత్రమే. కొన్నేళ్లుగా మేం ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ.. కాబుల్ నుంచి సానుకూల స్పందన రాలేదు" అని మంత్రి వాపోవడం గమనార్హం. ఇదిలాఉంటే.. శుక్రవారం రాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో 10 మంది మరణించినట్లు తెలుస్తోంది. వారిలో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డ్ వెల్లడించింది. తాజా దాడులతో 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది. ఇప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఏస్థాయికి చేరతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలాఉంటే.. అఫ్గాన్‌కు భారత్ సహకరిస్తోందంటూ పాక్ ఝం/లిపదేపదే చేస్తోన్న ప్రేలాపనలకు మన విదేశాంగ శాఖ గట్టి కౌంటర్ ఇచ్చింది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగు వారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటని మండిపడింది.

## ఆర్‌ఎస్‌ఎస్ మార్చ్‌కు హాజరైన పంచాయతీ అధికారి సస్పెండ్



**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)నిర్వహించిన మార్చ్‌లో పాల్గొన్న అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. కర్నాటకలోని రాయ్‌చూర్ జిల్లాలోగల సిర్వార్ తాలూకాలో ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న కేపీ ప్రవీణ్ కుమార్‌ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ (ఆర్‌డీపీఆర్) విభాగం సస్పెండ్ చేసింది. ఆయన లింగ్‌సుగూర్‌లో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది రూట్ మార్చ్‌లో ఆ సంస్థ యూనిఫారం ధరించి పాల్గొన్నారు. ఫలితంగా ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. ఐఏఎస్ అధికారిణి అరుంధతి చంద్రశేఖర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులో కేపీ ప్రవీణ్ కుమార్.. కర్ణాటక సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమాలు, 2021లోని మూడవ నియమం ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు రాజకీయ తటస్థత, క్రమశిక్షణ, తగిన ప్రవర్తనను కలిగివుండాలి. కుమార్‌పై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిగే వరకు ఆయనకు జీవనాధార భత్యం అందిస్తారు. కర్ణాటక ప్రభుత్వం-ఆర్‌ఎస్‌ఎస్ మధ్య ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ క్రమశిక్షణా చర్య తీసుకోవడం గమనార్హం. ప్రభుత్వ సంస్థలలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని,సంస్థతో సంబంధం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐటీ, ఆడీపీఆర్ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఇటీవల ముఖ్యమంత్రిని కోరారు. కేపీ ప్రవీణ్ కుమార్‌పై సస్పెన్షన్ వేటువేయడాన్ని మంత్రి ఖర్గే సమర్థించారు. ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోలేదని పేర్కొన్నారు. కాగా బీజేపీ ఈ సస్పెన్షన్‌ను ఖండించింది. ఇది రాజకీయ ప్రేరేపితమని, హిందూ సంస్థలపై కాంగ్రెస్ అసహనాన్ని కలిగి ఉందని ఆరోపించింది.

# చిమ్మ చీకటిలో ఢిల్లీ..!



చీకటి.. ఢిల్లీ నగరానికి బాగా అలవాటైపోయింది. ఎన్ని చర్యలు చేపట్టినా ఢిల్లీలో 'చీకటి'ని తగ్గించలేకపోతున్నాయి ప్రభుత్వాలు. దీనికి కారణం గాలి కాలుష్య తీవ్రత అదుపులో లేకపోవడమే. దాంతో మరొకసారి ఢిల్లీని చిమ్మ చీకటి అల్లేసింది. దీపాల పండుగ దీపావళి రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం చుట్టుముట్టింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి దిజారిపోవడంలో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్య నియంత్రణ మండలి తెలిపిన వివరాల ప్రకారం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉన్నప్పుడు దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటేసింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదయ్యింది. నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అలాగే ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది.

ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలులోకి తెచ్చారు. ఈ దశలో నిర్మాణ, కూల్చివేతల పనులను నిలిపివేయాల్సి ఉంటుంది. అలాగే డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం లాంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగిన పక్షంలో రెండో దశ కింద అధికారులు మరిన్ని కఠినమైన చర్యలను చేపట్టనున్నారు. ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత వాతావరణంలో పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు తెలిపారు. గాలి వేగం తక్కువగా ఉండటానికి తోడు ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు చెబుతున్నారు. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం వల్ల చిన్నారులు, వృద్ధులతో పాటు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తీవ్రమైన ఆనారోగ్య సమస్యల బారిన పడతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లకూడదని, ఒకవేళ తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ఇళ్లలో ఎయిర్ ప్యూరిఫైయర్లు వాడాలని చెబుతున్నారు.

## పాక్- అఫ్గాన్ ఘర్షణలు..

## వాటిని ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్

కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి మధ్య సంఘర్షణలను ఆపడం తనకు తేలికన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తో కలిసి ట్రంప్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్- అఫ్గాన్ మధ్య నెలకొన్న ఘర్షణల గురించి ప్రస్తావించారు. అఫ్గాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం తనకు అర్థమైందన్నారు. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే.. అది తనకు చాలా సులభమన్నారు. అదే సమయంలో తాను యూఎస్‌ను పాలించాలన్నారు. అయినప్పటికీ.. యుద్ధాలను ఆపడం అంటే తనకు చాలా ఇష్టం అని వ్యాఖ్యానించారు. ఎందుకంటే ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ఆపడం తనకు నచ్చుతుందన్నారు. ఈసందర్భంగా తాను ఇప్పటికే లక్షల మంది ప్రాణాలు కాపాడానని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తాను ఎనిమిది యుద్ధాలు కొనసాగకుండా ముగించానని ట్రంప్ ఉద్ఘాటించారు.

# కర్నూలులో సంక్షేమ సహాయకుల జిల్లా సర్వ సభ్య సమావేశం..



కర్నూలు అక్టోబర్ 19 వృదయం న్యూస్ బ్యూరో: కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల సమావేశం.పులి శేఖర్ మరియు పరమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా బత్తుల అంకమ్మరావు పాలుగొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా ప్రధాన డిమాండ్లను వెంటనే నెరవేర్చేలాగా మన అసోసియేషన్ తరపున గట్టిగా ప్రయత్నం చేయాలని కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ తరపున కోరడం జరిగింది.వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రధాన సమస్యలు అయినటువంటి ప్రమోషన్ ఛానల్, సీనియారిటీ జాబితా మరియు ప్రమోషన్స్, జాబ్ చాట్ లేకపోవడం,స్కూల్స్ లో టిఎంఎఫ్ ఫొటోస్ తీయడం నుండి విముక్తి కల్పించడం, ఆ సందర్భంగా ఇన్చార్జి డ్యూటీ వేయడం లాంటి విషయాలని సర్వసభ్య సమావేశంలో చర్చించడం జరిగింది. గత ఆరు సంవత్సరాల నుండి ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరియు ఇతర సేవలు అందించడంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ముందు ఉన్నప్పటికీ సర్వీస్ మేటర్ విషయంలో మరియు ప్రమోషన్ విషయంలో అందరికంటే వెనుకబడి ఉన్నారని కాబట్టి ఈ విషయం మీద మనం పోరాడాలి అని కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అధ్యక్షులు పులిశేఖర్ పేర్కొన్నారు. వీటన్నింటిమీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పై అధికారుల ద్వారా తీసుకుని వెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని అంకం రావు తెలపడం జరిగింది. వెల్ఫేర్ అసిస్టెంట్ కు సంబంధించి ప్రమోషన్ విషయమే ఇతర డిపార్ట్మెంట్లతో కలిపి ప్రమోషన్స్ విషయమై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో ప్రమోషన్ లేనటువంటి స్టాఫ్ కి ప్రమోషన్స్ కల్పించే విషయంలో కృషి చేస్తున్నామని తెలపడం జరిగింది. అదేవిధంగా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పేరును వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ లేదా ఆఫీసర్ గా మార్చాలని ప్రయత్నం చేస్తున్నాం అని చెప్పడం జరిగింది. అసందర్భ ఇన్చార్జి డ్యూటీ నుంచి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరలో ఈ విషయం మీద స్పష్టత వచ్చేలాగా కృషి చేయడం జరిగిందని ఈ విషయం మీద వెల్ఫేర్ అసిస్టెంట్స్ ఉన్నట్టువంటి ఇబ్బంది తొలగించుట కొరకు ఒక సర్కులర్ విడుదల చేయాలని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. వారు కూడా స్పందించి ఇదివరకే కొన్ని జిల్లాల్లో సమస్యల్ని పరిష్కరించడం కూడా జరిగింది.ఇంకా కొన్ని జిల్లాల్లో పరిష్కరించడంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.అదేవిధంగా ప్రతి మండలంలోనూ మండల కమిటీలు ఏర్పాటు చేసుకుని పటిష్టమైన జిల్లా యూనియన్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్ర స్థాయిలను పటిష్టమైన రాష్ట్ర యూనియన్ ఏర్పాటు అయితే మన సమస్యలు మనం పరిష్కరించుకోవటానికి సులభతరం అవుతుందని అంకం రావు తెలిపారు. రాష్ట్రంలో ఏ వెల్ఫేర్ అసిస్టెంట్ కు సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకుని వస్తే మేము అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ట్రాన్స్ఫర్స్ విషయంలో టీచర్స్ కి ఏ విధంగా అయితే ట్రాన్స్ఫర్ జరుగుతున్నాయో అదే పద్ధతిలో మాకు కూడా ట్రాన్స్ఫర్ జరిగే విధంగా త్వరలో ఆన్లైన్ మాడ్యూల్ తీసుకురావడం జరుగుతుందని దాని ద్వారా ట్రాన్స్పరెంట్ గా జరగడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి పలనాడు జిల్లా నుండి వైయస్ రెడ్డి, బాపట్ల జిల్లా నుండి హరికృష్ణ, నంద్యాల జిల్లా నుండి గౌస్ భాష, మరియు కర్నూలు జిల్లా ట్రెజరర్ వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి,గోపాల్, మరియు అన్ని మండలాల నుండి వచ్చినటువంటి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ నంద్యాల జిల్లా నుండి వచ్చినటువంటి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా గ్యార్మీ పండుగ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, (వృదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు పట్టణంలోని మట్టిమసీదు వీధిలో తెలుగు దేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు నూరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా హజరత్ దస్తగిరి స్వామి గ్యార్మీ పండుగ జరిగింది. ముందుగా తెలుగు దేశం పార్టీ నాయకులు నంద్యాల రాఘవరెడ్డి, మెట్టుపల్లి రామచంద్రారెడ్డి లకు నూరి ఆధ్వర్యంలో ఫకీర్ ల మేళతాళాలతో మట్టీమసిద్ వీధిలో ఘనంగా స్వాగతం పలికారు. హజరత్ దస్తగిరి స్వామి జెండా చెట్టు కు పూల చాదర్ కప్పి చదివింపులు గావించారు. అనంతరం పేద ప్రజలకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ నూరి పిలుపు మేరకు దస్తగిరి స్వామి గ్యార్మీ లో పాలుపంచుకోవడం సంతోషదాయకం అన్నారు. అందరికీ ఆ దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. మైనారిటీ నాయకులు నూరి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి 25 వ వార్డు ప్రజలు తనను తన కుటుంబ సభ్యులను ఆదరిస్తున్నారని వారి అభ్యున్నతి కోసం, వార్డు అభివృద్ధి తన శాయశక్తులా కృషి చేశానని, చేస్తానని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న దర్గా ను సొంత ఖర్చులతో నూతనంగా నిర్మించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు వంగనూరు మురళీధర్ రెడ్డి, జిలాన్ బాషా, కమాల్ బాషా, వెల్లాల మహమ్మద్ గౌస్, పోసా భాస్కర్, మైనారిటీ నాయకులు కుతుబుద్దీన్, జబీవుల్లా, ఖాజా మైనుద్దీన్, ఇస్మాయిల్, మాబుసేన్, ఖాజాపీర్, చోటు, జాఫర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర అభిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, (వృదయం ప్రతినిధి) శ్రీ ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానము మన అగస్త్యేశ్వరాలయంలో ఈ రోజు మాస శివ రాత్రి మహా పర్వ దినము కనుక తెల్లవారుజామున నుండి స్వామి వారికి రుద్ర అభిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం ఆరు గంటలకు గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ రుద్ర హోమములు తదనంతరం సాయంత్రం స్వామీ వారికి అమ్మవార్లకు ఆర్జిత కళ్యాన కార్యక్రమములు చాలా ఘనంగా పూర్తి అయినాయి ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య గారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేద పాఠశాల గురువు వారి శిష్య బృందంతో ఘనంగా పూర్తి చేశారు.

# శ్రీగురుధాంధర్మక్షేత్రాన్ని సందర్శించిన పీవీ సింధు



జగ్గయ్యపేట అక్టోబర్ 19వృ ద యం న్యూస్ఒలంపిక్ విజేత, పద్మశ్రీ, పద్మ భూషణ్, అర్జున్, ఖేల్ రత్న అవార్డుల విజేత బ్యాట్మింటిన్ క్రీడాకారిణి పీవీ.సింధూ, దత్త దంపతులు కుటుంబ సమేతంగా ఆదివారం జగ్గయ్యపేట మండలం బలుసుపాడు లోని శ్రీ గురుధాం ధర్మక్షేత్రాన్ని సందర్శించారు. ప్రముఖ తాత్వికులు శివశ్రీ గెంటేల వెంకట రమణ దంపతులు వారిని సంప్రదాయ రీతిలో సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. గురుధాం సత్సంగంలో, సద్గురు శ్రీ శివానంద మూర్తి భగవానుల పూజలు, పల్లకీ సేవల్లో సింధు ఆత్మీయంగా పాల్గొన్నారు. పీవీ.సింధు మాట్లాడుతూ గురుధాం సందర్శనం, వెంకట రమణ సందేశం తనకెంతో ఆనందాన్ని కలిగించాయని అన్నారు. యువత జీవితంలో ఆశయంతో, విజయంపై ఆశతో జీవించాలని అన్నారు. ఎంత గొప్ప స్థితికి వెళ్ళినా ప్రశాంతత అనేది మనకు తోడుగా ఉండాలన్న వెంకట రమణ గురుదేవుల సందేశం తనకు మనసుకు హత్తుకుంది అన్నారు. గురుధం వ్యవస్థాపకులు వెంకట రమణ మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడాకారులు అయిన సింధూ తల్లిదండ్రుల స్ఫూర్తి తో పాటు అకుంఠిత దీక్ష, పుణ్య కార్యక్రమాలు అంత గొప్ప స్థితిని ఇచ్చారన్నారు.

కార్యక్రమంలో అంతర్జాతీయ విలువిద్యా విజేత గెంటేల ఆనంద్ శంకర్, హర్షిణీ దంపతులు పాల్గొన్నారు.

# నేడు నగరపాలక పీజీఆర్‌యస్ రద్దు

కర్నూలు అక్టోబర్ 19 వృదయం న్యూస్ బ్యూరో :దీపావళి పండుగ సెలవు కారణంగా సోమవారం నగరపాలకలో జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు దీన్ని గమనించాలని, ఏవైనా స్థానిక సమస్యలుంటే పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# డ్రోన్ తో గాలింపు ..



బహింగంగా మద్యం సేవిస్తున్న 19 మంది మందుబాబులు అరెస్ట్.

ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, (వృదయం ప్రతినిధి) కడప జిల్లాఎస్పీ నచికేత్ విశ్వనాథ్. ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు డీఎస్పీ పూతి భావన నేతృత్వంలో ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు డ్రోన్ సాంకేతికత ను ఉపయోగించి బహిరంగంగా మద్యం సేవించే ప్రాంతాలపై ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషన్ అధ్వర్వంలో డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా ప్రొద్దుటూరు టౌన్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ముఖ్యంగా రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో, దొరసాని పల్లి,రెండు కొళాయిలు మరియు ఖాళీ రియల్ వెంచర్ల లో క్షుణ్ణంగా గాలించి ,బహిరంగంగా మద్యం సేవిస్తున్న సమూహాలను గుర్తించి, అ ప్రాంతాల్లో మద్యం సేవిస్తూ అల్లరి చేస్తున్న 19 మంది మందుబాబులను అరెస్ట్ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే అనుచిత చర్య అని, మద్యం సేవించిన వ్యక్తులు త్రాగిన మైకంలో గొడవలకు పాల్పడే అవకాశం ఉన్నందునప్రజా శాంతి భద్రత పరిరక్షణ దృష్ట్యా, ఇకపై బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీమతి భావన హెచ్చరించారు.ఈ డ్రోన్ ఆపరేషన్ లో ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై లు అరుణ్ రెడ్డి,కె.సి.రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ న్యాయవాదుల సదస్సులో అర్థాల కేశవులు దంపతులకు ఘన సన్మానం.

♦ న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు సమక్షంలో అపూర్వ గౌరవం.



తిరుపతి, అక్టోబర్ 19 (వృదయం ప్రతినిధి). తిరుపతి స్థానిక యూత్ హాస్టల్ నందు జూనియర్ అడ్వకేట్ సమ్మిట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షణ , సామాన్యులకు చట్టం, న్యాయం మీద అవగాహన వంటి పలు అంశాల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా కే సెవెన్ ఇన్ఫోటెక్ సీ ఈ ఓ , ఆర్టీఐ జాతీయ డైరెక్టర్, మానవ హక్కుల జాతీయ కన్వీనర్ అర్థాల కేశవులు దంపతులకు ఘనంగా సన్మానం చేశారు, ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోళ్ళ శశి కుమార్, హై కోర్టు న్యాయవాది ఆకుల భారతి, హై కోర్టు న్యాయవాది వెంకటరమణ, న్యాయవాది హ్యూమన్ రైట్స్ అసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఫణేంద్ర, జై గౌడ్ సంఘ యూత్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఉమేష్ గౌడ్, ఆకుల నవీన్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త జానకి రామన్ మరియు న్యాయ విద్యార్థులు నాగార్జున ,అవునూరు పుష్ప లత,అవునూరు మీనాకుమారి, పవిత్ర, చందన, పాల్, శరత్ , లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో జూనియర్ అడ్వకేట్స్ సమ్మిట్ నీ పెద్ద ఎత్తులో నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# అక్టోబర్ 20వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం"రద్దు.

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ .**



కర్నూలు అక్టోబర్ 19 వృదయం న్యూస్ బ్యూరో: జిల్లా ప్రజలకు , పోలీసులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన... జిల్లా ఎస్పీ .అక్టోబర్ 20 వ తేది సోమవారం దీపావళి పండుగ (ప్రభుత్వ సెలవు దినం కావడంతో) సంధర్బంగా కర్నూలు కొత్తపేటలో ని కర్నూల్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) "ను రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# దీపావళి పండుగ శుభాకాంక్షలు

కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వైవి. సుదర్శన్ రెడ్డి

కడప అక్టోబర్ 19 వృదయం న్యూస్భారతదేశంలోని కౌలు రైతులకు, రైతులకు, కౌలు రైతు సంఘం నాయకులకు, రైతు సంఘం నాయకులకు, సిపిఐ పార్టీ నాయకులకు, ప్రజా సంఘాల నాయకులకు, మిత్రులకు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ... అలాగే ప్రజలందరికీ దీపావళి వెలుగుల పండుగ అని చిన్న పెద్ద తేడా లేకుండా ఇంటిల్లిపాది ఆస్వాదించే ఆనందాల వేడుక అని అందరూ బానసంచా కాల్చి హ్యాపీగా జరుపుకోవాలం టూ.. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరడమైనది.

# జూనియర్ న్యాయవాదుల సదస్సులో ఉమేష్ గౌడ్ కి ఘన సన్మానం.

♦ న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు సమక్షంలో అపూర్వ గౌరవం.



తిరుపతి, అక్టోబర్ 19 (వృదయం ప్రతినిధి). తిరుపతి స్థానిక యూత్ హాస్టల్ నందు జూనియర్ అడ్వకేట్ సమ్మిట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షణ , సామాన్యులకు చట్టం, న్యాయం మీద అవగాహన వంటి పలు అంశాల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా జై గౌడ్ సంఘ యూత్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఉమేష్ గౌడ్ కి ఘనంగా సన్మానం చేశారు, ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోళ్ళ శశి కుమార్, హై కోర్టు న్యాయవాది ఆకుల భారతి, కె సెవెన్ ఇన్ఫోటెక్ సీ ఈ ఓ అర్థాల కేశవులు, హై కోర్టు న్యాయవాది వెంకటరమణ, న్యాయవాది హ్యూమన్ రైట్స్ అసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఫణేంద్ర, ఆకుల నవీన్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త జానకి రామన్ మరియు న్యాయ విద్యార్థులు నాగార్జున ,అవునూరు పుష్ప లత,అవునూరు మీనాకుమారి, పవిత్ర, చందన, పాల్, శరత్ , లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో జూనియర్ అడ్వకేట్స్ సమ్మిట్ నీ పెద్ద ఎత్తులో నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం:కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



%శ్రీకూర్మం: శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆదివారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి.. పురాణ ప్రాశస్థ్యం గురించి తెలుసుకున్నారు. పుష్కరిణి పరిసర ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేయొచ్చో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. దేశంలోనే 7వ శతాబ్దానికి చెందిన ఏకైక పురాతన కూర్మనాథ ఆలయాన్ని మరింత అభివృద్ధి చెయ్యాల్సిన అవశ్యకత ఎంతో ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. మొదటి విడతగా శ్వేత పుష్కరిణి, పిండ ప్రదాన ప్రాంతంలో భవనం, పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. దీని కోసం ఇండిగో సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

# జూనియర్ న్యాయవాదుల సదస్సులో వెంకట రమణకి ఘన సన్మానం.

తిరుపతి, అక్టోబర్ 19 (వృదయం ప్రతినిధి). తిరుపతి స్థానిక యూత్ హాస్టల్ నందు జూనియర్ అడ్వకేట్ సమ్మిట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షణ , సామాన్యులకు చట్టం, న్యాయం మీద అవగాహన వంటి పలు అంశాల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా హై కోర్టు న్యాయవాది వేంకట రమణ కి ఘనంగా సన్మానం చేశారు, ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోళ్ళ శశి కుమార్, హై కోర్టు న్యాయవాది ఆకుల భారతి, కె సెవెన్ ఇన్ఫోటెక్ సీ ఈ ఓ అర్థాల కేశవులు, జై గౌడ్ సంఘ యూత్ వింగ్ జిల్లాప్రెసిడెంట్ ఉమేష్ గౌడ్, న్యాయవాది హ్యూమన్ రైట్స్ అసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఫణేంద్ర, సామాజిక కార్యకర్త జానకి రామన్ మరియు న్యాయ విద్యార్థులు నాగార్జున ,అవునూరు పుష్ప లత,అవునూరు మీనాకుమారి, పవిత్ర, చందన, పాల్, శరత్ , లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో జూనియర్ అడ్వకేట్స్ సమ్మిట్ నీ పెద్ద ఎత్తులో నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి

కర్నూలు అక్టోబర్ 19 వృదయం న్యూస్ బ్యూరో: కర్నూల్ పట్టణంలో పేదలకు వైద్య విద్య అందించే ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని కోటి సంతకాలతో నిలదీ ద్దామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షు రాలు ఎస్వీ విజయ మనోహరి పిలుపునిచ్చారు. ఈ రోజు స్థానిక 6 వ వార్డు బేకర్ కట్ట వీధిలో ఇంటింటికెళ్లి కోటి సంతకాల సేకరణ చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలు, సామాన్యులు, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలని గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ప్రకారం శంకుస్థాపన చేపట్టి పనులు ప్రారంభించారన్నారు. కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే మెడికల్ కళాశాలల పనులు నిలి పివేసి ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టాలని సీఎం చంద్ర బాబు నాయుడు చూడటం దారుణమన్నారు. జగనన్నకు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే పీపీపీ విధానాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. పీపీపీని విరమించేంత వరకు వైఎస్సార్సీపీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ప్రజల్లోనూ కూటమి తీరుపై తీవ్ర వ్యతిరేకత వస్తోందని, ప్రజాభిప్రాయాన్ని తీసుకొని గవర్నర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, రాంపుల్లయ, నరసింహులు యాదవ్, కిషన్,వస్తాద్, బాబూభాయ్, చాంద్ కార్పొరేటర్ జుబేర్, ఫిరోజ్, సర్వేష్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వుదయం



# పలువురిని పరామర్శించిన విక్కుర్తి



అవనిగడ్డ అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆదివారం పలువురిని పరామర్శించారు. అవనిగడ్డ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ భూపతి రేణుకయ్య మాతృమూర్తి భూపతి జానకమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. రేణుకయ్యను శ్రీనివాస్ పరామర్శించి జానకమ్మ మృతికి సంతాపం తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన భూపతి వెంకట బసవయ్య అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ వెంకట బసవయ్యను పరామర్శించి, అనారోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.. అవనిగడ్డ ఒకటవ వార్డుకు చెందిన కమ్మిలి వెంకటేశ్వరరావు సతీమణి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతి చెందారు. వెంకటేశ్వరరావు గృహంలో వెంకటేశ్వరరావు, కుమారులు రాధాకృష్ణ, ప్రతాప్ లను శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య, రేపల్లె ముసలయ్య, భూపతి సాంబశివరావు, బొప్పన రమణ తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాట స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి సిపిఐ మంత్రి టీజీ భరత్ వినతి



కర్నూలు అక్టోబర్ 19 వుదయం న్యూస్ బ్యూరో :కర్నూలు లో మంత్రివర్యులు టీజీ భరత్ సిపిఐ పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగినది మంత్రిని కలిసిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి మహేష్ శ్రీనివాసరావు చంద్రశేఖర్ అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శికె శ్రీనివాసులు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు నల్లన్న గిద్దమ్మ అన్వర్ భద్ర కుమార్ పులుసుబ్బయ్య నగర్ శాఖ కార్యదర్శి కుమార్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు రామకృష్ణారెడ్డి మంత్రితో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పేదల కోసం దాదాపు వెయ్యి మంది దాకా స్థలాలు పట్టుకొని కొట్టాలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు అక్కడ నీళ్లు లేక కరెంటు లేక రోడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నారని కావున పేదల సౌకర్యం కోసం నీటి సమస్యను కరెంటు సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులతో మాట్లాడి పట్టాలు వచ్చేటట్లు చర్యలు చేపట్టాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతంలోని పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చినది కావున ఇప్పటికే స్థలాలు పట్టుకొని గుడిసెలు వేసుకుని కాపురం ఉంటున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు డబ్బులు ఇవ్వాలని రారు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది మంత్రి మాట్లాడుతూ స్థానిక ఎమ్మార్వో తో మాట్లాడి పట్టాలు వచ్చేటట్లు చూస్తామని పేదలందరికీ న్యాయం చేస్తానని సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది.

# దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలి



కడప,అక్టోబర్ 19,(వుదయం ప్రతినిధి) దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని, కాలుష్య రహిత ప్రకృతిని అందించాలంటే దీపావళి రోజున కొన్ని జాగ్రత్తలు, నియంత్రణలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలియజేశారు. తీసుకోవలసిన జాగ్రత్తలు: 1.టపాసులు కాల్చేటప్పుడు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పెద్దవారు దగ్గరుండి కాల్పించాలి. 2.టపాసులు కాల్చేటప్పుడు సిల్క్ లేదా పట్టు దుస్తులు ధరించకూడదు. కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలి. 3.ఇరుకు రోడ్లు, బాల్కనీల్లో కాకుండా విశాలమైన ప్రదేశాల్లోనే టపాసులు కాల్చాలి. 4.టపాసులు కాల్చుకోవడం అయిపోయిన తరువాత చేతులు, కాళ్లు, ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. 5.శీతాకాలంలో వాయు కాలుష్యం పెరిగే అవకాశం ఉంది. శ్వాస సంబంధిత సమస్యలు రాకుండా అందరూ విధిగా మాస్క్ లను ధరించాలి. 6.అనుకోకుండా ప్రమాదం సంభవించిన సందర్భంలో ఇంట్లో అత్యవసర వైద్య కిట్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. అనంతరం వెంటనే వైద్యులను సంప్రదించాలి. అనుసరించాల్సిన విధానాలు: 1.పర్యావరణహితమైన గ్రీన్ టపాసులు మాత్రమే ఉపయోగించాలి. 2.సాధ్యమైనంత వరకు ఎక్కువ పొగ, అధిక శబ్దం వచ్చే టపాసులకు దూరంగా ఉండాలి. 3.అర్ధరాత్రి వరకు కాకుండా, నిర్ణీత సమయం వరకే టపాసులు కాల్చే విధంగా మనల్ని మనం నియంత్రించుకోవాలి.

# దివిసీమ ఉప్పెన సమయంలో ముందుగా స్పందించిన మానవతావాది హీరో కృష్ణ



అవనిగడ్డ అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):ఆదివారం సుప్రసిద్ధ సినీ హీరో సూపర్ స్టార్ స్వర్గీయ ఘట్టమనేని కృష్ణ సోదరుడు, ప్రముఖ సినీ నిర్మాత ఘట్టమనేని ఆది శేషగిరిరావు దివిసీమ పర్యటనకు వచ్చారు. వారికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి ఆది శేషగిరిరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ గొప్ప మానవతావాది అన్నారు. ఆది శేషగిరిరావు అన్నకు తగిన తమ్ముడిగా రామ లక్ష్మణుల్లా ఉండే వారన్నారు. తమ కుటుంబంతో హీరో కృష్ణ అత్యంత సన్నిహితంగా ఉండటమే కాకుండా మండలి వెంకట కృష్ణారావు చేపట్టే కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించే వారన్నారు. 1975లో మండలి వెంకట కృష్ణారావు ప్రపంచ ప్రథమ తెలుగు మహాసభలను దిగ్విజయంగా నిర్వహించటం ద్వారా తెలుగు ప్రజల నడుమ సమైక్యతను, పెంపొందించేందుకు చేసిన కృషిలో హీరో కృష్ణ భాగస్వాములై రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి నిధులు సేకరించి సమకూర్చటంలో ప్రముఖ పాత్ర వహించారని స్మరించుకున్నారు. 1977 మే నెలలో అవనిగడ్డలో కృష్ణారావు ఏర్పాటు చేసిన రాష్ట్ర నాటకోత్సవాలకు తన సతీమణి విజయనిర్మలతో కలసి వచ్చారని తెలిపారు. 1977 నవంబర్ 19న సంభవించిన దివిసీమ ఉప్పెన బాధితులను చూసి కృష్ణ చలించిపోయారని తెలిపారు. పెను విషాదం నుంచి దివిసీమ ప్రజలను కాపాడేందుకు మండలి వెంకట కృష్ణారావు చేపట్టిన విస్తృత సహాయక చర్యలు, దివిసీమ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో హీరో కృష్ణ భాగస్వాములయ్యారని తెలిపారు. దివిసీమను సందర్శించి రూ.పదివేల విరాళం ప్రకటించడంతోపాటు, రూ.లక్ష విలువచేసే నిత్యవసర వస్తువులు ఉప్పెన బాధితులకు అందజేశారని తెలిపారు. అంతేకాకుండా ఒక సంవత్సరం పాటు తనకు వచ్చే ఆదాయంలో పది శాతం తుఫాను బాధితులకు అందజేసిన దయార్ద్ర హృదయులు హీరో కృష్ణ అని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు. దీంతోపాటు హీరో కృష్ణ తాను నటించిన ఊరికి మొనగాడు సినిమాలో దివిసీమ ఉప్పెన బీభత్సాన్ని, బాధితుల కష్టాలను ప్రపంచానికి తెలిసేలా సుప్రసిద్ధ సినీ పాటల కవి వేటూరి సుందర రామమూర్తితో పాట రాయించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకుల దృష్టికి దివిసీమకు వచ్చిన కష్టాన్ని చూపించి సహాయక చర్యలు మరింత విస్తృతంగా జరిగేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ విధంగా కృష్ణ కుటుంబంతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆదిశేషగిరిరావును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, మండలి శేషు, చెన్ను బాబురావు, కూనపరెడ్డి చంద్రశేఖర్ అన్నపరెడ్డి రామదాసు, బాలు శ్రీనివాస్, అడపా శ్రీను, మైలా హరిబాబు, కొక్కిలిగడ్డ గ్రామ కూటమి నాయకులు మీసాల శివరాం ప్రసాద్, మాతంగి జనార్ధన్, బండి కోళ్ల రామారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మీసాల ప్రభుదాసు, వై.కిరణ్ కుమార్, గొల్లమందల మధు, వై.జనార్దన్ రావు, రెబ్బ శ్రీనివాసరావు, మీసాల పెద్దబాబు, గుంటూరు కిషోర్, భూపతి రాఘవ, బండికోళ్ల శివశంకర్ ప్రసాద్, బండికోళ్ల శివ నాగ పోతరాజు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముందర పొట్టెమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

**దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**



కావలి, అక్టోబరు 19, వుదయం న్యూస్:కావలి నియోజక వర్గ ప్రజలకు ముందర పొట్టెమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కావలి శాసనసభ్యులు వెంకట కృష్ణారెడ్డి కోరుకున్నారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంలో అక్టోబర్ 17 నుండి 19 వరకు మూడు రోజుల పాటు జరిగే శ్రీశ్రీశ్రీ ముందర పొట్టెమ్మ తల్లి దేవతా సహిత శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ముందర పొట్టెమ్మ ను, గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కావలి నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ఎమ్మెల్యే కోరారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

**విధినిర్వహణలో వారు చేసిన త్యాగాలు, సేవలే పోలీసుశాఖను ఉన్నత స్థానంలో నిలిపాయి**

**అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు**

కడప , అక్టోబర్ 19,(వుదయం ప్రతినిధి)విధినిర్వహణలో , అసాంఘిక శక్తుల చేతిలో మృతి చెందిన పోలీసు సిబ్బంది సంక్షేమ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయం లోని మిని పోలీసు కాన్ఫరెన్సు హాలులో అదనపు ఎస్పీ(పరిపాలన) కె.ప్రకాష్ బాబు ఆదివారం సమావేశమయ్యారు. ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), కుటుంబ స్థితి గతులు, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదనపు ఎస్పీ(పరిపాలన) కె.ప్రకాష్ బాబు మట్లాడుతూ మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి అమరవీరుల పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిబ్బంది సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసుశాఖ ఎల్లప్పుడు సహాయ, సహకారం అందిస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి తనకు విన్నవించవచ్చని, పరిశీలించి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, డి.పి.ఓ ఎ.ఓ వెంకట రమణ, సూపరింటెండెంట్ సురేష్, ఆర్.ఐలు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్,సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు.



జగ్గంపేట. అక్టో బర్ 19: వుదయం న్యూస్. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా శనివారం రాత్రి గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పల్లేల బాబి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోకవరం పట్టణమంతా ఫ్లెక్సీలతో అలంకరించి జ్యోతుల నెహ్రూ స్వాగత ముఖ ద్వారం ఏర్పాటుచేసి బాణాసంచా కాల్పులతో ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట వెళ్లి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం గోకవరం నాయకులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించామని ప్రజా నాయకుడికి నిర్వచనం మా ఎమ్మెల్యే అని బాబి అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ రౌతు రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, గోకవరం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రాయవరపు శ్రీను, జనసేన టౌన్ ప్రెసిడెంట్ పదిలం మురళి, మండిగ గంగాధర్, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పైల శ్రీను, చిటికెల పాండు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనసేన నాయకులు గమిని దుర్గాప్రసాద్, గున్నూరు లాజర్, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వడ్డెర సంక్షేమ సంఘం నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక

కడప అక్టోబర్ 19 వుదయం న్యూస్వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గం సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు బాలకొండయ్య, రమణయ్య ఆధ్వర్యంలో నూతన జిల్లా అధ్యక్షులుగా చంద్రగిరి నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాయచోటి వెంకటసుబ్బయ్య (కమలాపురం) లను ఎన్నుకోవడం జరిగింది. కడప నగరం వైయస్సార్ మెమోరియ ప్రెస్ క్లబ్ లో ఆదివారం వడ్డెరల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నేతలు మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గాన్ని పాలకులు పట్టించుకోని తరుణంలో సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సి ఉందని వడ్డెర సంఘ నాయకులు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో వడ్డెర్లను వాడుకుని తీరా అధికారంలోకి వచ్చాక విస్మరించడం జరుగుతోందన్నారు. ఈ కారణంగా తరతరాలుగా వడ్డెర్లు ఎలాంటి అభ్యున్నతికి నోచుకోలేదన్నారు. ముఖ్యంగా చట్ట సభల్లో ప్రాతినిధ్యం లేకపోవడంతో తమ సమస్యలు పట్టించుకునే నాధుడే లేడన్నారు. ముఖ్యంగా వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని సుదీర్ఘ కాలంగా పోరాడుతున్నా.

# కోటి సంతకాల సేకరణ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్ లో ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీలోని వైఎస్సార్సీపి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయంతో సంతకాలు తీసుకున్నారు.

# మాలేపాటి భాను ఇక లేరు

**దగదర్తి లో విషాదఛాయలు అలుముకున్న వైనం**

కావలి, అక్టోబరు 19, వుదయం న్యూస్: మాలేపాటి భానుచందర్(40) ఇక లేరు అనే వార్త దగదర్తి మండల ప్రజలను తీవ్ర విషాదంలో ముంచివేసింది. మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడిగా, ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు అన్న కుమారుడిగా, దగదర్తి మండలంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులుగా ఎదుగుతూ తిరిగిరాని లోకాలకు వెళ్లడం తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఎంతోమందికి కొండంత అండగా ఉన్న మాలేపాటి భానుచందర్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. సమీపస్తుల నుంచి సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. భానుచందర్ చిన్నాన సుబ్బానాయుడు అనారోగ్యంతో విజయవాడ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఐసీయూలో ఉన్నాడు. తనకు అన్ని దగ్గరుండి చూసుకుంటూ అనుకోనని రీతిలో శనివారం రాత్రి హార్ట్ ఎటాక్ కు గురై అక్కడే చనిపోయినట్లు తెలిపారు. ఒకపక్క సుబ్బా నాయుడు పరిస్థితి బాధాకరంగా ఉండగా మరోపక్క కుమారుని మృతిచెందిన వార్త విని తండ్రి రవీంద్ర నాయుడు కుటుంబం శోకసంద్రంలో మునిగింది. భానుచందర్ కు భార్య, రెండు నెలల బాబు ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక ప్రజలు తీవ్ర శోకసముద్రంలో మునిగారు. ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుందాం.

# సియం సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి, అక్టోబరు 19, వుదయం న్యూస్: కావలి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా వ్యాధుల తో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారికి 57 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. వివిధ వ్యాధులపై చికిత్స పొంది, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గం లోని 696 మంది కి ఇప్పటి వరకు రూ. 6,17,48,841 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో 57 మంది లబ్ధిదారులకు రూ. 37,22,710 చెక్కులు అందజేశారు. రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. మొత్తం 1000 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 696 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. భానుచందర్ కు నివాళి : టిడిపి యువనేత, దగదర్తి మండల మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు భానుచందర్ అకాల మృతి తీరని లోటు అని కావలి శాసనసభ్యులు తెలిపారు. సందర్భంగా ఆయనకు నివాళు లర్పించారు. టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు మధ్యలో భానుచందర్ ఎంతో సౌమ్యుడు అని,టిడిపి పార్టీకి, దగదర్తి మండల ప్రజలకు తీరని లోటుని కొనియాడారు.

# జిల్లా యువజనోత్సవాలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు కు ఆహ్వానం



కర్నూలు అక్టోబర్ 19 వుదయం న్యూస్ బ్యూరో :కర్నూలు నగర శివారులోని రవీంద్ర మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ఈ నెల 22 న నిర్వహించే జిల్లా యువజనోత్సవాలకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ను ఆహ్వానించారు... కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎంపీ స్వగృహంలో సెట్కూరు సీఈఓ డాక్టర్.వేణు గోపాల్ ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు...ఈ సందర్భంగా యువజనోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, పోటీల గురించి సెట్కూరు సీఈఓ ఎంపీ కి వివరించారు...ఈ సందర్భంగా యువజనోత్సవాలలో యువత పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ నాగరాజు కోరారు.

# ఆర్ఎస్ఏ జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలో స్వర్ణ పతకం సాధించిన-షేక్ రిఫా

- **అసాధారణ ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**
- **స్కేటింగ్ లో ప్రతిభ కనపరుస్తున్న నారాయణస్కూల్ విద్యార్థి షేక్ రిఫాను అభినందించిన – సీఐటీయూ**

జమ్మలమడుగు, అక్టోబర్ 19, (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రోలర్స్ స్కేటింగ్ అసోసియేషన్(ఏపీఆర్ఎస్ఏ) ఆర్ఎస్ఏ కడప జిల్లా అనుబంధం ఆధ్వర్యంలో శనివారంనాడు జరిగిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలో జమ్మలమడుగు పట్టణానికి చెందిన షేక్ రిఫా స్వర్ణ పతకం సాధించింది. కడప యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన రోడ్ రేస్‌లో స్వర్ణ పతకం సాధించగా,మునిసిపల్ స్టేడియంలో జరిగిన రెండు రింక్ రేస్‌లలో రెండు స్వర్ణ పతకాలు దక్కించుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణఅధ్యక్షులు కామ్రేడ్ ఏసుదాసు గారు మాట్లాడుతూ స్కేటింగ్ కోసం ఎంతో నిబద్ధతతో,విశ్రమించక అంకితభావంతో,సాదించాలనే దృఢ సంకల్పం తో పని చేయటం వల్లే ఈ ఫలితం దక్కింది అన్నారు. బాల్యం నుండే విద్యార్థులు ఈ విధంగా కార్యదక్షత, పట్టుదలను అలవరచుకొని ఏకగ్రత తో విజయాలు సాదించాలి అన్నారు. నారాయణ స్కూల్ విద్యార్థులు అందరు కూడా చిన్నారి షేక్ రిఫా ను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.